


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 77 | బుధవారం 5 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 77 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 5 WEDNESDAY NOVEMBER 2025 | PAGES : 8 | Rs :2-00

### ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

## పవన్ కల్యాణ్ కీలక ప్రకటన



- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత
- ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు
- పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం 'స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' (సాస్కి) పథకం కింద రూ. 2,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను మెరుగుపరచనున్నట్టు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి పలు దశల్లో నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## ఘోర రైలు ప్రమాదం.. పలువురు దుర్మరణం



న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో భారీ రైలుప్రమాదం చోటుచేసు కుంది. లాల్‌ఖాదన్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో ఒక ప్యాసింజర్ రైలు గూడ్స్ రైలును ఢీకొనడంతో 10 మంగది మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. బిలాస్‌పూర్ నుంచి కట్ని వైపు వెళ్తున్న ప్యాసింజర్ రైలు హౌరా మార్గంలో లాల్‌ఖాదన్ వద్ద నిలిపివున్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఢీకొన్న దెబ్బకు ప్యాసింజర్ రైలు బోగీలు ఒక్కసారిగా తారుమారైనాయి. కొన్ని బోగీలు పట్టాలు తప్పడంతో భయానక దృశ్యం నెలకొంది. ప్రయాణికులు ఒక్కసారిగా బయటకు పరుగులు తీయగా.. ఘటనా స్థలంలో ఆర్తనాదాలు మోగాయి. సమాచారం అందుకున్న వెంటనే రైల్వే అధికారులు, స్థానిక పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని బిలాస్‌పూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. గాయపడినవారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. రైల్వే శాఖ తరపున ప్రత్యేక రక్షణ బృందాలు హెలికాప్టర్ సహాయంతో రక్షణ చర్యల్లో నిమగ్నమయ్యాయి. ప్రమాదం జరిగిన హౌరా-ముంబై ప్రధాన రైలుమార్గంలో రైలు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పలు రైళ్లను రద్దు చేస్తూ, కొన్ని రైళ్లను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించారు. ఓవర్ హెడ్ ఎలక్ట్రిక్ వైర్లు, సిగ్నల్ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైల్వే అధికారులు తెలిపారు. మార్గం పునరుద్ధరణకు కనీసం 10-12 గంటలు పట్టవచ్చని అంచనా. ప్రమాదం అనంతరం రైల్వే శాఖ అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు విడుదల చేసింది. గాయపడిన వారి వివరాల కోసం ప్రయాణికుల కుటుంబ సభ్యులు సంప్రదించవచ్చని తెలిపింది. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం కింద రూ. 10 లక్షలు, తీవ్ర గాయపడిన వారికి రూ. 2 లక్షలు, స్వల్ప గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం ప్రకటించారు. ప్రమాదంపై రైల్వే మంత్రి తక్షణమే సమీక్ష చేపట్టి, దర్యాప్తు ఆదేశించారు. ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరుగుతుందని తెలిపారు. "ప్రాణనష్టం చాలా బాధాకరం. బాధిత కుటుంబాలకు పూర్తి సహాయం అందిస్తాం," అని రైల్వే మంత్రి పేర్కొన్నారు. గత ఏడాది కూడా బిలాస్‌పూర్ రైల్వే డివిజన్ పరిధిలోని చంపా వద్ద ఇలాంటి ఘటన జరిగింది. ఆ సమయంలో రెండు సరుకు రైళ్లు ఢీకొని మూడు మంది ప్రాణాలు కోల్పోయారు. 2021లో రాయ్‌గఢ్ జిల్లాలో జరిగిన ప్రమాదంలో 40 మందికి పైగా గాయపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరగడం పట్ల రైల్వే సేఫ్టీ వ్యవస్థలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### ఏపీ మద్యం స్కామ్: ముంబై లింక్‌ను ఛేదించిన సిట్..

## 49వ నిందితుడిగా వ్యాపారి

- లిక్కర్ స్కామ్ దర్యాప్తులో కీలక పురోగతి
- మనీ లాండరింగ్ మూలాలను గుర్తించిన సిట్ అధికారులు
- ముంబై వ్యాపారి అనిల్ చోఖ్రాను విచారించిన ప్రత్యేక బృందం
- వందల కోట్లు లాండరింగ్ చేసినట్లు విచారణలో అంగీకారం
- కేసులో 49వ నిందితుడిగా చోఖ్రాను చేర్చిన దర్యాప్తు సంస్థ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో తీవ్ర సంచలనం సృష్టించిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసు దర్యాప్తులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరో కీలక ముందడుగు వేసింది. ఈ స్కామ్‌లో కమీషన్ల రూపంలో అక్రమంగా సంపాదించిన నల్లధనాన్ని మనీ లాండరింగ్ ద్వారా తెల్లధనంగా మార్చిన కీలకమైన లింక్‌ను అధికారులు ఛేదించారు. ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ముంబైకి చెందిన వ్యాపారి అనిల్ చోఖ్రాను విచారించి, కీలక సమాచారం రాబట్టారు. మనీ లాండరింగ్ కేసుల్లో అనిల్ చోఖ్రాకు పాత నేర చరిత్ర ఉంది. డొల్ల కంపెనీలు సృష్టించి నల్లధనాన్ని చలామణీ చేయడంలో ఆయన సిద్ధహస్తుడని అధికారులు గుర్తించారు. గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు 2017, 2021 సంవత్సరాల్లో రెండు వేర్వేరు కేసుల్లో ఆయనను అరెస్టు చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన ఆయన్ను గత ప్రభుత్వ పెద్దలు సంప్రదించినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. క్రిపటి ఎంటర్‌ప్రైజెస్, నైస్‌నా మల్టీ వెంచర్స్ వంటి నాలుగు డొల్ల కంపెనీల ద్వారా వందల కోట్ల రూపాయల లావాదేవీలు జరిపినట్లు ఆధారాలు లభించాయి. విశ్వసనీయ సమాచారం మేరకు.. రెండు రోజుల క్రితం సిట్ అధికారులు ముంబై వెళ్లి, సేకరించిన సాంకేతిక ఆధారాలను అనిల్ చోఖ్రా ముందు ఉంచారు. ఎవరెవరితో సంప్రదింపులు జరిపారనే వివరాలు సహా అన్ని ఆధారాలు చూపడంతో, ఆయన నేరాన్ని అంగీకరించినట్లు తెలిసింది. మద్యం స్కామ్‌లో వచ్చిన వందల కోట్ల రూపాయలను తన డొల్ల కంపెనీల ద్వారా తెల్లధనంగా మార్చినట్లు ఆయన ఒప్పుకున్నారని సమాచారం. దీంతో సిట్ అధికారులు అనిల్ చోఖ్రాను ఈ కేసులో 49వ నిందితుడిగా చేర్చారు. ఈ మేరకు విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేశారు. ఇప్పటికే ఈ కేసులో 48 మంది నిందితులుగా ఉండగా, 12 మందికి పైగా అరెస్ట్ అయ్యారు. కొందరు బెయిల్‌పై బయట ఉండగా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి వంటి కీలక నిందితులు బెయిల్ లభించక ఇంకా జైల్లోనే ఉన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో సిట్ అధికారులు త్వరలోనే అనిల్ చోఖ్రాను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

### అధికారంలోకి వస్తే మహిళలకు ఏడాదికి రూ.30,000..

## తేజస్వి యాదవ్ భారీ హామీ



న్యూఢిల్లీ : బీహార్‌లో ఎన్నికల వేడి తారస్థాయికి చేరుకున్న వేళ ప్రతిపక్ష ఆర్జేడీ నేత, మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ మహిళల కోసం భారీ హామీని ప్రకటించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని మహిళలకు ఏటా రూ. 30,000 ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఈ మొత్తాన్ని వచ్చే ఏడాది జనవరిలో ఒకేసారి వారి ఖాతాల్లో జమ చేస్తామని స్పష్టం చేశారు. తొలి దశ పోలింగ్‌కు రెండు రోజుల ముందు పాట్నాలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తేజస్వి యాదవ్ ఈ ప్రకటన చేశారు. అధికార ఎన్డీయే కూటమి ఇప్పటికే 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' కింద కోటి మందికి పైగా మహిళల ఖాతాల్లో రూ. 10,000 జమ చేసింది. దీనికి పోటీగా, తేజస్వి తమ 'మాయ్ బహిన్ మాన్ యోజన' పథకాన్ని ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 14న మకర సంక్రాంతి పర్వదినాన ఈ రూ. 30,000 మొత్తాన్ని ఒకే విడతలో అందిస్తామని ఆయన వివరించారు. "నేను చాలా ప్రాంతాల్లో పర్యటించి అక్కాచెల్లెళ్లతో మాట్లాడాను. మా పథకం పట్ల వారంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. ఇది తమకు ఆర్థిక న్యాయం చేకూరుస్తుందని వారు భావిస్తున్నారు. అందుకే వారి డిమాండ్ మేరకు నెలనెలా కాకుండా ఒకేసారి ఈ మొత్తాన్ని అందించాలని నిర్ణయించాం" అని తేజస్వి పేర్కొన్నారు. వాస్తవానికి, గత వారం విడుదల చేసిన మేనిఫెస్టోలో నెలకు రూ. 2,500 చొప్పున ఇస్తామని ఆర్జేడీ ప్రకటించింది. ఇదే సమయంలో రైతులు, ఉద్యోగులకూ పలు హామీలు ఇచ్చారు. వరికి కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాల్‌కు రూ. 300, గోధుమకు రూ. 400 బోనస్ ఇస్తామన్నారు. ఉపాధ్యాయులు, పోలీసులు, ఆరోగ్య కార్యకర్తలు సహా ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు వారి సొంత జిల్లాకు 70 కిలోమీటర్ల పరిధిలోనే బదిలీలు ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) తిరిగి అమలు చేస్తామని కూడా తేజస్వి పునరుద్ఘాటించారు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

### పోర్న్ బ్యాన్ చేయాలంటూ పిటిషన్..

## నేపాల్ లో ఏం జరిగిందో చూశారు కదా? అంటూ సుప్రీంకోర్టు ప్రశ్న




న్యూఢిల్లీ : ఇంటర్నెట్ లో మితిమీరిపోతున్న అశ్లీల కంటెంట్ పై నిషేధం విధించాలంటూ దేశ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న ఈ అశ్లీల వీడియోలు, క్లిప్పులు ఎదిగే పిల్లల మనసులను కలుషితం చేస్తాయని, తీవ్ర దుష్పరిణామాలకు కారణమవుతాయని పిటిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని డివిజనల్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్ లో ఇటీవల జరిగిన జెన్ జెడ్ ఆందోళనలను ప్రస్తావించింది. ఇంటర్నెట్ లోని పలు సైట్లపై నిషేధం విధించడం వల్ల నేపాల్ లో చోటుచేసుకున్న పరిణామాలు చూశారు కదా అంటూ పిటిషనర్ ను ప్రశ్నించింది. ఇప్పటికి ప్పుడు ఈ పిటిషన్ ను విచారించలేమని చెబుతూ 4 వారాలకు వాయిదా వేసింది. ఈ నెల 23న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పదవీ విరమణ చేయనున్న నేపథ్య ంలో.. ఈ పిటిషన్ పై విచారణకు ఆయన సుముఖంగా లేరని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**పిటిషనర్ ఇంకా ఏమన్నారంటే..**

డిజిటలైజేషన్ తర్వాత దేశంలో ఇంటర్నెట్ వాడకం విపరీతంగా పెరిగిందని, చిన్నాపెద్దా తేడా లేకుండా, అక్షరాస్యతతో సంబంధంలేకుండా అందరూ నెట్ వాడుతున్నారని పిటిషనర్ చెప్పారు. కోవిడ్ తర్వాత చిన్నారుల్లో కూడా మొబైల్, ట్యాబ్, ల్యాప్ టాప్ వాడకం పెరిగిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో ఇంటర్నెట్ లో అశ్లీల కంటెంట్ ను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. పోర్న్ కట్టడికి సంబంధించి జాతీయ స్థాయిలో ఓ పాలసీ తీసుకురావాలంటూ కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ కోర్టును అభ్యర్థించారు.

**సైట్లను నిషేధించడం లేదేం..**

ఇంటర్నెట్లో పోర్న్ ను ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రోత్సహించే సైట్లు కోట్ల సంఖ్యలో అందుబాటులో ఉన్నాయని పిటిషనర్ చెప్పారు. ఈ వెబ్ సైట్లకు కేంద్రం ఎందుకు అనుమతిస్తోందని ప్రశ్నించారు. ఒక్క మన దేశంలోనే 20 కోట్ల అశ్లీల వీడియోలు, వీడియో క్లిప్పులు ఆన్ లైన్ లో అమ్మకానికి ఉన్నాయని చెప్పారు. డిజిటలైజేషన్ తర్వాత ఆన్ లైన్ లో అశ్లీల కంటెంట్ కేవలం ఒక్క క్లిక్ తో అందరికీ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆన్ లైన్ లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న ఈ అశ్లీల కంటెంట్ వల్ల ఎదిగే పిల్లల మనసులు కలుషితమవుతాయని, ఇది దుష్పరిణామాలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ లోని 69 ఏ ఆర్టికల్ ప్రకారం అశ్లీల కంటెంట్ ను ప్రోత్సహించే వెబ్ సైట్లపై నిషేధం విధించే అవకాశం ఉన్నప్పటికీ కేంద్రం ఈ దిశగా చర్యలు తీసుకోవడంలేదని పిటిషనర్ విమర్శించారు.

# బాపట్ల జిల్లాలో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా ....

# ధృతరాష్ట్రుల్లా వ్యవహరిస్తున్న అధికారులు



రాయల్ జర్నలిజం (బాపట్ల జిల్లా ప్రత్యేక ప్రతినిది) నవంబర్ 4 : విధులు సక్రమంగా నిర్వహించడానికి ప్రభుత్వం దగ్గర జీతం తీసుకుంటున్న అధికారులు, అయితే తమ విధులు నిర్వహించకుండా చూసి చూడనట్లుగా వ్యవహరించడానికి రేషన్ మాఫియా ఏమిస్తుంది అని ప్రజల్లో చర్చ వినిపిస్తుంది. పేదల పొట్ట నింపాల్సిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కు బాపట్ల జిల్లాలో కొత్త మాఫియా తెరలేపింది. సర్కార్ అందించే సబ్సిడీ ధాన్యాన్ని రాత్రి వేళల్లో లారీలు, ఆటోలు ద్వారా బయటకు తరలిస్తూ డాన్ లు కోట్లు గడి0చడానికి సహకరిస్తున్నారు.




ఇంతజరుగుతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

**ప్రతి మండలంలో రాత్రివేళ బియ్యం రవాణా !**

%బాపట్ల, చీరాల, పిడుగురాళ్ల, సావర్లపాడు, యడ్డనపూడి మండలాల్లో రాత్రివేళల్లో గోదాముల నుండి రేషన్ బియ్యం బస్తాలు గల్లంతవుతున్నాయని సమాచారం. కొన్ని చోట్ల బియ్యాన్ని ప్రైవేట్ గోదాముల్లో దాచిపెట్టి, తర్వాత రైస్ మిల్లులో ఒకవిదత పాలిష్ పట్టి 25 కేజీల ప్యాక్ లు చేసి మార్కెట్ లో మామూలు బియ్యంగా విక్రయించే వ్యవహారం నడుస్తోందని స్థానికులు చెబుతున్నారు. "ప్రతి నెల రేషన్ కార్డు దారులకు బియ్యం తగ్గిపోతుంది, కానీ అదే ప్రాంతంలో మిల్లుల దగ్గర పెద్ద మొత్తంలో ప్రభుత్వ బియ్యం కనిపిస్తున్నాయట. ఇది ఎవరి నిర్లక్ష్యం?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బాపట్ల మండలం లోని ఓ గ్రామీణ ప్రాంతం లో అధికార పార్టీని అడ్డుపెట్టుకున్నజాతిపిత దర్జాగా రేషన్ రవాణా చేస్తూ కోట్లు దండుకున్తున్నాడు, ఆ నియోజకవర్గం నుండి ప్రతి ప్రతి గింజా అతని వద్దకే రావాలని హుకుం జారీచేశాడట, ఐతే నియోజకవర్గం మాత్రమే కాకుండా ప్రక్క నియోజకవర్గాలనుండి కూడా ఆ జాతి పిత వాద్ధకు చేరుతున్నాయన్నడి విశ్వసనీయ సమాచారం.

**పట్టుబడుతున్నా... వదిలేస్తున్నారా?**

ఇటీవల పిడుగురాళ్ల మండలంలో విజిలెన్స్ బృందం పట్టుకున్న రేషన్ బియ్యం కేసు ఇంకా విచారణ దశలోనే ఉందట. సంబంధిత సివిల్ సప్లై అధికారులు, స్థానిక పోలీసు అధికారులు కేసులు నమోదు చేసినా, తదుపరి చర్యలు మాత్రం లేవని సమాచారం. ఇటీవల చీరాలలో ఓ రేషన్ బియ్యం రవాణా చేస్తున్నలారీ బురదలో కూరుకుపోయిన సందర్బంలో స్థానికులు పోలీసులకు సమాచారం అందించినప్పటికీ స్పందించిన దికారి లేరని సదరు విషయం పై కొంత గోదావకుడా జరిగినట్లు సమాచారం, ఈ వ్యవహారం సర్దుమనగకముందే చిన్నగంజాం సమీపం లో మరో నాలుగు లారీల రేషన్ బియ్యం పట్టుకున్నసంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు సమాచారం అందించి పట్టించి నప్పటికీ "పట్టుకున్నవారు కూడా తర్వాత 'మౌనం' అవుతున్నారు" అంటూ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



**అధికారుల నిర్లక్ష్యమే మూలం**

జిల్లాలో సివిల్ సప్లై శాఖ, మాండల సప్లై అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్లు తమ బాధ్యతలు నిర్వర్తించడంలో విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "ఫీల్డ్‌లో తనిఖీలు చేస్తున్నామంటారు, కానీ చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడండంతో సంబంధిత అధికారులు బియ్యం రవాణా మాఫియాతో కలిసిపోయారా?" అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.ప్రజల ఆవేదనస్థానిక మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ససంఘాలు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలని, సంబంధిత అధికారులపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు. "పేదలకు ఇచ్చే బియ్యం మాఫియాల జేబుల్లోకి వెళ్తే ప్రభుత్వ పథకాలు అర్ధరహితమవుతాయి. కలెక్టర్ గారు స్వయంగా దర్యాప్తు చేయాలి" అని బాపట్లలో ఒక సామాజిక సేవా సంస్థ ప్రతినిధి డిమాండ్ చేశారు.

**ఉన్నతాధికారుల జోక్యం అవసరం**

జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై జాయింట్ డైరెక్టర్, విజిలెన్స్ విభాగం అధికారులు తక్షణమే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# నేరాలను కట్టడి చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరం.... జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్







రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 04 : జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు అధికారులు మంగళవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా తమ తమ పరిధుల్లో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, నేరాలను అరికట్టడం, శాంతి భద్రతలను పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో ముఖ్యమైన కూడళ్ళు, రహదారులు, బస్టాండ్లు, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, ప్రజలు అధికంగా చేరుకునే ప్రదేశాల్లో పోలీసులు పర్యటించారు. ప్రజలతో మమేకమై రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ వలన కలిగే ప్రయోజనాల గురించి, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి వివరించి వాటి భారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పించారు. వాహన తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని వాహనదారులకు చలానాలు విధించారు. సున్నితమైన ప్రాంతాల్లో విజిలెన్స్ పెంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి ప్రజల మధ్య ప్రత్యక్షంగా మమేకమై ఉండడం ద్వారా నేరాలను తగ్గించడం, శాంతి భద్రతలను పరిరక్షించడం సాధ్యమవుతు ందన్నారు. నేరాలను కట్టడి చేయడానికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నా, లేదా అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు లేదా డయల్ 112 టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజలు తమ భద్రత కోసం 112 టోల్-ఫ్రీ నంబర్ సేవలను వినియోగించుకోవాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా తక్షణ సహాయం అందించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: ఎస్పీ బి.ఉమా మహేశ్వర్




రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 04 : నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజల భద్రతే మా ధ్యేయమని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ తెలిపారు. నవంబర్ 4 వ తేదీ మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులలో ప్రైవేట్ వాహనాలు మరియు అద్దె వాహనాలను తనిఖీ చేసి వాటి పత్రాలను తనిఖీ చేసి అవి నడుపుతున్న డ్రైవర్లకు బాపట్ల జిల్లా పోలీసు అధికారులు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో ప్రధానంగా %చీఎ-16, ూఎ%-216 అనే రహదారులు ఉన్నవని, ఈ రహదారుల ద్వారా అనేకమంది ప్రతిరోజు సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, బెంగళూరు, వైజాగ్ లకు ప్రయాణం చేస్తుంటారని ఈ ప్రయాణంలో



ఎక్కువ భాగం ప్రవేట్ బస్సులు మరియు అద్దె బస్సులేనని ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా జిల్లాలోని పోలీసు అధికారులు ఎంవిఐ అధికారులతో కలిసి సంయుక్తంగా బస్సులు తనిఖీ చేయడం జరుగుతుందని. ఈ బస్సులు తనిఖీ చేసే సమయంలో బస్సులను రోడ్డు పక్కన సురక్షితమైన ప్రదేశంలో నిలిపి బస్సు డ్రైవర్ కు ఆల్కహాల్ పరీక్ష నిర్వహించడం, బస్సు యొక్క పర్మిషన్, ఫిట్ నెస్, డ్రైవర్ యొక్క లైసెన్స్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించటం. ఒకవేళ ప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటానికి అవకాశాలు ఉన్నాయో పరిశీలించటం, ఏమైనా ప్రమాదానికి అవకాశం ఉన్న వస్తువులు ఉన్నాయో చూడటం, ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాలో డ్రైవర్లకు, సిబ్బందికి, అదేవిధంగా ప్రయాణికులకు కూడా వివరిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేయటం వలన ప్రయాణికులకు కూడా అవగాహన పెరుగుతుందని డ్రైవర్లు సిబ్బంది కూడా క్రమశిక్షణతో మెలుగుతారని ఇలాంటి కార్యక్రమాలు ఇకముందు కూడా జరుగుతాయని ప్రయాణికులకి మెరుగైన సేవలందించటమే బాపట్ల పోలీస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రయాణికులు నగదును చెల్లించి ప్రయాణం చేసేటప్పుడు సౌకర్యంతో పాటుగా రక్షణ పరమైన సౌకర్యాలు కూడా పొందే హక్కు ఉందని ప్రయాణికులు కూడా బస్సు ఎక్కేటప్పుడు అత్యవసర ద్వారం ఎక్కడుంది? ఎటువంటి జాగ్రత్తలు ఈ బస్సు వారు తీసుకుంటున్నారు?, డ్రైవర్ మరియు ఆ బస్సు సిబ్బంది కండిషన్ ఎలా ఉంది కూడా గమనిస్తూ ఉండాలని, ఏదైనా భద్రతాపరమైన లోపం ఉన్న డ్రైవర్ మరియు సిబ్బంది భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించిన, ఆల్కహాల్ సేవించారని అనుమానంగా ఉన్న వెంటనే 112 నెంబర్ కు ఫోన్ చేసి



సమాచారం అందించాలని తెలిపారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ నూతన కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే నసీర్
- నూతన కమిటీ అధ్యక్షునిగా బాబురావు ఎంపిక



గుంటూరు,:పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు టిడిపి తెలుగు యువత రాష్ట్ర నాయకులు అబ్బూరి మల్లి బాబుతో కలిసి ఎమ్మెల్యే నియామక పత్రాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. మొదట నుంచి తెలుగుదేశం పార్టీని తమ భుజస్కందాలపై నిలిపి నడిపించింది వెనకబడిన వర్గాలేనని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టారని తెలిపారు. గుంటూరు నగరంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని, తూర్పు నియోజకవర్గం రూపురేఖలు మారుస్తున్నామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అంటేనే నమ్మకం అని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా తాము పని చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం కల్పించాల్సిన బాధ్యత నాయకులదేనని తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నూతన కమిటీ ప్రెసిడెంట్ గా పీ బాబురావు, వైస్ ప్రెసిడెంట్లుగా ఏ శంకరరావు, పి చెన్నయ్య జనరల్ సెక్రటరీగా సిహెచ్ శివరామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం దేవా, ఏ సంపత్, ఎన్ సుందర్ బాబు, ఎన్ సుబ్బయ్య, బి దేవదాసు, సెక్రటరీలుగా జి నాగరాజు, సిహెచ్ జకరయ్య, ఆర్ సుధాకర్ బాబు, ఎల్ నరేంద్ర, ఐ సాంసన్, అఫీషియల్ స్పోక్ పర్సన్లుగా బి నాగమల్లేశ్వరి, కే మరియకుమారి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కె ప్రేమ్ కుమార్ నియామక పత్రాలు అందుకున్నారు.

# సేంద్రియ సాగుతో అధిక దిగుబడులు

**వర్మీ కంపోస్టును విరివిగా వాడాలి: ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోండి: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



విజయవాడ,నవంబర్ 04 (రాయల్ జర్నలిజం ) వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ పద్ధతులు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ రైతులకు సూచించారు. పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామ రైతు సేవ కేంద్రాన్ని, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నందిగామ ఆర్డిఓ కే. బాలకృష్ణతో కలసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.... వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. మట్టి పరీక్షలు (సాయిల్ టెస్ట్) తప్పనిసరిగా చేయించాలని, వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన పోషకాలు అందించాలని చెప్పారు. వర్మీ కంపోస్ట్ వాడడం ద్వారా నేల సారం మెరుగవుతుందన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పూర్తిస్థాయిలో వర్మీ కంపోస్టును తయారు చేయాలని ఆదేశించారు. తద్వారా ఇటు వ్యర్థాల నిర్వహణతో పాటు, అటు వ్యవసాయ రంగానికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఇంటి నుంచి చెత్త సేకరణ విధానం మరింత మెరుగవ్వాల న్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,పంచాయతీ, వ్యవసాయ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**ఆంధ్రప్రదేశ్ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాంధ్ర సాంబశివరావు**



విజయవాడ,నవంబర్ 04 (రాయల్ జర్నలిజం ) మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాంధ్ర సాంబశివరావు అన్నారు.మంగళవారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సుముఖత తెలియ జేస్తూ పది కోట్ల రూపాయల నిధులను కూడా ప్రకటించటం సంతోషదాయకమైనప్పటీకి, సంవత్సరం ఆరునెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవటం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాలా కార్పొరేషన్ లు ఏర్పాటు చేసినప్పటికీ, దశాబ్దాలుగా మాజీ సైనికులు ఎదురు చూస్తున్న మాజీ సైనికుల కార్పొరేషన్ మాత్రం మాటలకే పరిమితం అవ్వటం పట్ల మాజీ సైనికులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు కొంత అసంతృప్తి చెందుతున్నారని తెలియ జేశారు. ఎలాంటి నేరచరిత్ర, ఎలాంటి కేసులు లేని మాజీ సైనికుల నే కార్పొరేషన్ సభ్యులు గా ఎన్నుకోవాలి.పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయటం మరియు కొన్ని జిల్లాలకు పేర్లు ఖరారు కోసం ప్రభుత్వం ఒక కమిటిని కూడా నియమించడం స్వాగతించవలసిన విషయమే. అయితే, జిల్లాలకు పేర్లు ఖరారు లో అనేక యుద్ధాలలోనూ మరియు దేశ రక్షణలోనూ బలిదానాలు చేసిన వీర సైనికుల పేర్ల ను కూడా జిల్లాల కు పెట్టడానికి పరిగణనలోకి తీసుకోవాలి.ప్రస్తుత ఆధునిక భారత దేశంలో సైనికులు కానీ మాజీ సైనికులు కానీ అన్ని రంగాలలో ప్రావీణ్యత పొంది ఉంటున్నారు. కాబట్టి అర్హులైన మాజీ సైనికులకు ప్రభుత్వ రంగాలలో అవకాశాలు కల్పించే విదంగా కేవలం రెండు శాతం మాత్రమే ఉన్న రిజర్వేషన్లను పెంచి గతంలో ఉన్నట్లు పది శాతానికి పెంచాలి. ప్రస్తుతం రాష్ట్రంలో అమలు కాబడుతున్న హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతి వలన మాజీ సైనికుల కు సరైన న్యాయం జరగట్లేదు కాబట్టి, హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతిని ఎత్తి వేసి సాధారణ పద్ధతిలో మాజీ సైనికుల కు రిజర్వేషన్ లు అమలు చేయాలి. వార్ విడోస్ కు విడోస్ కు కూడా రిజర్వేషన్ లలో ప్రత్యేక మైన అవకాశాలు కల్పించాలి. రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు( వరదలు, తుఫాన్ లు లేక అల్లర్లు) సంభవించినప్పుడు పోలీసు వారికి సహకరించటానికి అన్ని రంగాలలోనూ ఉత్తమమైన శిక్షణ పొందిన మాజీ సైనికులను ఉపయోగించుకోవటానికి పోలీసు శాఖ లో మాజీ సైనికులకు ఎక్కువగా అవకాశాలు కల్పించాలి.దేశ సేవ దృష్ట్యా అనేక ప్రాంతాల్లో చదువుకునే మాజీ సైనికుల పిల్లలకు మన సొంత రాష్ట్రంలో స్థానికులు గా గుర్తించకపోవడం చాలా బాధాకరం. మన రాష్ట్రానికి చెందిన సైనికుల పిల్లలు ఎక్కడ చదువుకున్న స్థానికులుగా గుర్తించాలి.మాజీ సైనికులు రిటైర్మెంట్ తర్వాత మూడు సంవత్సరాల లోపు మాత్రమే ప్రభుత్వ భూముల కేటాయింపు కు అప్లై చేసుకునే విధానానికి స్వస్తి పలికి, మాజీ సైనికులు ఎప్పటికైనా మాజీ సైనికులు గానే పిలవబడతారు కాబట్టి తన జీవిత కాలంలో ఎప్పుడైనా ప్రభుత్వ భూములకు అప్లై చేసుకునే విదంగా జి ఓ ను సవరించాలి.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు రాజకీయ రంగాన కూడా మాజీ సైనికులకు/మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు రిజర్వేషన్ కల్పించాలి.రాష్ట్రంలో కొన్ని చోట్ల మాజీ సైనికులపై మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యుల పై జరుగుతున్న దురాగతాలను దాడులను అరికట్టే విదంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి.ఈ రాష్ట్రంలో షుమారు ఒక లక్షా పది వేలకు పై బడి ఉన్న మాజీ సైనికులు, కుటుంబ సభ్యుల తో కలుపుకుంటే షుమారు ఆరు లక్షల మంది ఉంటారు కాబట్టి, ప్రభుత్వాలు మాజీ సైనికుల సంక్షేమం పట్ల అశ్రద్ధ వహించటం సరైన పద్ధతి కాదని తాంధ్ర తెలియజేశారు.కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సూరెడ్డి శివకుమార్ (అడ్వకేట్), గౌరవాధ్యక్షులు అన్నే రామారావు, స్టేట్ కమిటీ ట్రెజరర్ కె ఉమామహేశ్వర రావు, గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు,తాడివాక రుక్మదరరావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా



**కర్లపాలెం.** రాయల్ జర్నలిజం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగొల్లపాలెంలో...9 వ తరగతి చదువుతున్న పేర్లి.సహస్ర రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో జరిగిన వక్తృత్వ పోటీ లలో ద్వితీయ స్థానం పొంది, రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీ కి ఎంపికైన సందర్భంగా.... పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ప్రత్తిపాటి సుభాషిణి, %వీజూ%2 డాక్టర్ నంబూరి. విజయ శ్రీ లువిద్యార్థినిని, సోషల్ టీచర్ దత్ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీనివాస్, హేమలత, బాపూజీ, వెంకటేష్, మల్లికార్జున రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు. విద్యార్థిని విజయం పట్ల తల్లిదండ్రులు, SMC ఛైర్మన్. సుస్మిత. కెఇతర సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# లోకోమోటర్ దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ మోటర్ సైకిళ్లు

**ఈ నెల 25 లోగా దరఖాస్తులు చేసుకోవచ్చు**

**రాష్ట్ర దివ్యాంగులు మరియు వృద్ధుల సహాయ సంస్థ ఎండీ బి. రవిప్రకాష్ రెడ్డి**



విజయవాడ,నవంబర్ 04 (రాయల్ జర్నలిజం ) రాష్ట్రంలో అర్హులైన లోకోమోటర్ దివ్యాంగులకు ఉచితంగా రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల మంజూరు పథకానికి అర్హులై అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర దివ్యాంగులు మరియు వృద్ధుల సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి. రవిప్రకాష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుకూల వాహనం నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, రెగ్యులర్ డిగ్రీ, ఆ పై ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు, పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధితో జీవిస్తూ రాష్ట్రానికి చెందినవారై ఉండాలన్నారు. ఈ నెల 25 వ తేదీ నాటికి 18 నుండి 45 ఏళ్ల లోపు ఉండి 70 శాతం లోకోమోటర్ వికలాంగత కలిగి ఉన్నవారు, వార్షిక కుటుంబ ఆదాయం రూ. 3 లక్షల కంటే ఎక్కువ ఉండరాదని, దీనికి దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులు అని పేర్కొన్నారు. అర్హులైన వారు, పూర్తి వివరాలకు www.apdas-cac.ap.gov.in అనే వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా 25 నవంబరు 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్ బి. రవి ప్రకాష్ రెడ్డి ఆ ప్రకటనలో తెలియజేశారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో శ్రీ భార్గవి విద్యార్థులు ప్రథమ స్థానం




కర్లపాలెం,నవంబర్ 04 (రాయల్ జర్నలిజం కర్లపాలెం మండల కేంద్రంలోని ఎంవీరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచిన శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులు శవనం వెంకట స్వాతి ,రావి ఉష, షేక్ ముసిమిల్ లకు జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు నామ కళాధర్ మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కళాధర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 35 సంవత్సరాల నుండి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో చెకుముకి టాలెంట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు మండల స్థాయిలో ఎంపికైన శ్రీ భార్గవి హై స్కూల్, విద్యార్థులు నవంబర్ 23న జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా జిల్లా స్థాయి పోటీలకు కర్లపాలెం మండలం నుండి ఎంపికైన శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులను పాఠశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పేరాల వెంకట సురేష్, ప్రిన్సిపాల్ లక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వేణు, లక్ష్మీప్రసన్న సత్య శ్రీ,,దివ్య,సునీత పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# పదోతరగతి, ఇంటర్ మార్క్స్‌లిస్ట్‌లు పోగొట్టుకున్నారా..

## నో టెన్షన్, చాలా ఈజీగా తీసుకోవచ్చు



అమరావతి : టెన్త్, ఇంటర్ మార్కుల లిస్టులు పోగొట్టుకున్నారా? కంగారు పడకండి! మళ్లీ డూప్లికేట్ కాపీలు పొందడం చాలా సులభం. పదో తరగతికి %దీూజు ూ్రా% వెబ్‌సైట్, ఇంటర్మీడియట్‌కు %దీ×జు ూ్రా% వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అవసరమైన పత్రాలు, అఫిడవిట్, చలానా సమర్పిస్తే చాలు. మీ మార్కుల లిస్టులు తిరిగి మీ చేతికి వస్తాయి. పూర్తి వివరాలు తెలుసుకోండి! ప్రతి ఒక్కరికి టెన్త్, ఇంటర్ మార్కుల లిస్ట్‌లు చాలా ముఖ్యం.. ఉన్నత చదవులు, ఉద్యోగాలకు ఈ రెండు ఎంతో కీలకం. అయితే కొందరు పొరపాటున ఈ మార్కుల లిస్ట్‌లను పోగొట్టుకుంటారు. కొన్ని సందర్భాల్లో ఎక్కడ పెట్టామో కూడా తెలియకుండా మర్చిపోతుంటారు. ఇలా మార్కుల లిస్ట్‌లు పోగొట్టుకున్నవారు టెన్షన్ పడాల్సిన పనిలేదు. మళ్లీ మార్కుల లిస్ట్‌ల నకలు (డూప్లికేట్ కాపీ) పొందే అవకాశం ఉంది. మార్కుల లిస్ట్‌లు తీసుకోవాలంటే కొన్ని డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైన డాక్యుమెంట్లను సమర్పిస్తే అధికారులు పరిశీలించి డూప్లికేట్ మార్కుల లిస్ట్‌ను జారీ చేస్తారు. పదో తరగతి మార్కుల లిస్ట్ పోగొట్టుకున్నవాళ్లు %ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో ఓపెన్ చేయాలి. అక్కడ %ఱబజూశ్రీఱష్ఌవ ూఱజ ూాజూజూశ్రీఱష్ఌఱశీఅ ఖీశీతీఎ% అనే ఆప్షన్ అందుబాటులో ఉంటుంది.. దానిపై క్లిక్ చేస్తే ఓ దరఖాస్తు ఫారం వస్తుంది. ఆ ఫారంను ప్రింట్ తీసుకుని వివరాలు నమోదు చేయాలి. ఓ ఫోటోను దరఖాస్తుకు అంటించి పదోతరగతి చదవిన స్కూల్ హెడ్‌మాస్టర్‌తో సంతకం చేయించాలి.. అలాగే మార్కుల లిస్ట్ పోయినట్లుగా ఓ లేఖను కూడా తీసుకోవాలి. రూ.50 విలువైన స్టాంపు పేపర్‌పై ఓ అఫిడవిట్ ఉండాలి. ఎస్ఐ, డిప్యూటీ తహసీల్దార్, అంతకంటే ఎక్కువ స్థాయి అధికారి ఇచ్చే నాట్ ట్రేసింగ్ డాక్యుమెంట్ సమర్పించాలి.అంతేకాదు పోగొట్టుకున్న టెన్త్ క్లాస్ మార్కుల లిస్ట్ జిరాక్స్ కాపీ కూడా కచ్చితంగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ డాక్యుమెంట్లకు తోడు రూ.250 చలానాను కలిపి డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ వారికి.. పదో తరగతి చదివిన స్కూల్ హెడ్‌మాస్టర్ ద్వారా పోస్టులో పంపించాలి. ఇలా దరఖాస్తు పంపించిన నెలకు ఆ స్కూల్‌లకు డూప్లికేట్ మార్కుల లిస్ట్ వస్తుంది. ఓ ఫోటోను తీసుకెళ్లి స్కూల్‌లో అందజేస్తే.. ఆ మార్కుల లిస్ట్‌పై ఫోటోను అంటించి హెడ్‌మాస్టర్ సంతకం చేసి ఇస్తారు.ఒకవేళ ఇంటర్మీడియట్ మార్కుల లిస్ట్‌ను పోగొట్టుకుంటే.. %ఎఱఅఖజూ.ఖజూఌటం౦.ఱఅ% వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అక్కడ స్టూడెండ్ సర్వీస్ ఆప్షన్ ఉంటుంది.. అందులో డూప్లికేట్ (మొదటిసారి పోతే డూప్లికేట్), ట్రిప్లికేట్ (రెండోసారి పోతే ట్రిప్లికేట్) అనే మరో ఐకాన్ ఉంటుంది.. దానిపై క్లిక్ చేయగానే అప్లికేషన్ ఉంటుంది. అక్కడ హాల్‌టికెట్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్, మెయిల్ ఐడీ నమోదు చేయగానే విద్యార్థుల వివరాలు వస్తాయి. ఆ వివరాలను ఓసారి జాగ్రత్తగా చూసుకోవాలి. మొబైల్ నంబర్ నమోదు చేసి.. సర్టిఫికేట్ పోయిందా, చిరిగిపోయిందా అనే ఆప్షన్‌ను సెలెక్ట్ చేసుకోవాలి. ఒకవేళ మార్కుల లిస్ట్ పోగొట్టుకుంటే పోలీస్ ఎఫ్ఐఆర్ కాపీని.. ఒకవేళ మార్కుల జాబితా చిరిగిపోతే చిరిగిన కాపీని అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.మార్కుల లిస్ట్ పోగొట్టుకున్నవారు దగ్గరలో ఉండే మీసేవలో.. ఎఫ్ఐఆర్ కాపీ కోసం మిస్సింగ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుని తీసుకోవచ్చు. ఒక అఫిడవిట్ తీసుకుని, ఇంటర్ చదివిన కాలేజీ ప్రిన్సిపల్‌తో సంతకం చేయించాలి. అనంతరం అప్లికేషన్‌లో వివరాలు నమోదు చేసి అప్లోడ్ చేయాలి. సర్టిఫికెట్ ఎందుకు తీసుకుంటున్నారో కూడా ఆ అవసరాన్ని నమోదు చేయాలి. అలాగే చలానా తీసుకుని ఆన్‌లైన్‌లో సమర్పించాలి.. అప్పుడు అప్లికేషన్ నంబరు ఓపెన్ అవుతుంది. ఆ నంబర్ సాయంతో అప్లికేషన్ స్టేటస్ తెలుసుకునే అవకాశం ఉంటుంది. అలాగే అప్లోడ్ చేసిన ఒక సెట్ డాక్యుమెంట్లను ఇంటర్ చదివిన కాలేజీలో అందజేయాలి. అప్పుడు ఇంటర్ డూప్లికేట్ సర్టిఫికెట్ కాలేజీకి వస్తుంది.. అప్పుడు వెళ్లి తీసుకోవచ్చు.

# ఏపీలో వారందరికి షాక్.. ఆ భూముల రిజిస్ట్రేషన్లు రద్దు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రే షన్లపై కొరడా ఝుళిపిస్తోంది. కడప జిల్లాలో రూ.500 కోట్ల విలువైన 68 భూములను అక్రమంగా రిజిస్ట్రే షన్ చేయించుకున్నట్లు అధికారులు గుర్తిం చి, వాటిని రద్దు చేశారు. 2019 -2022 మధ్యకాలంలో జరిగిన ఈ వ్యవ హారంలో రాజకీయ నేతల ప్రమే యం ఉందని ఆరోపణలు వస్తున్నా యి. మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉంది. ఈ భూముల అంశంపై పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు చేస్తోంది. తాజాగా కడప జిల్లాలో రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కడపకు పక్కనే ఉన్న సీకేదిన్నె మండలంలో ప్రభుత్వ భూములను గత ప్రభుత్వ హయాంలో నేతలు కబ్జా చేశారని ఆరోపణలు వచ్చాయి. నిషేధిత జాబితాలో ఉన్న భూములను గత పాలనలో తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనే ఫిర్యాదులు వచ్చాయట. ఈ క్రమంలో ఇటీవల రూ. 20 కోట్ల విలువైన భూముల (చెర్లోపల్లె, కృష్ణాపురం గ్రామాల్లో) రిజిస్ట్రేషన్లను కడప జిల్లా కలెక్టర్ రద్దు చేయించగా.. తాజాగా మరో 68 భూములను గుర్తించారు. కమలాపురం, కడపకు చెందిన కొందరు కలిసి సీకేదిన్నె మండలంలోని ప్రభుత్వ భూములను అక్రమంగా తమకు రాయించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కడప రూరల్, బద్వేలు, పులివెందులలో అక్రమ భూముల రిజిస్ట్రేషన్ల వ్యవహారం బయటపడింది. సీకే దిన్నె మండలంలోని రామచంద్రాపురం, కొప్పర్తి, కృష్ణాపురం, తాడిగొట్ల, మామిళ్లపల్లె, విశ్వనాథపురం, ఊటుకూరులలో మొత్తం 68 డాక్యుమెంట్ల కింద దాదాపు రూ. 500 కోట్ల విలువైన భూముల్ని తమ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు అధికారులు గుర్తించారు. మరో 300 డాక్యుమెంట్ల వ్యవహారంపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయనున్నారు. ఆయా గ్రామాల్లో భూములకు సంబంధించి పత్రాలను రద్ద చేయనున్నారు. ఈ మేరకు సీకే దిన్నె తహసీల్దార్ కార్యాలయం జాబితా విడుదల చేసింది.ఈ భూములన్నీ పలువు రాజకీయ నేతల పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ అయినట్లు తేలింది. త్వరలోనే మరిన్ని అక్రమాలు బయటపడతాయంటున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించే పనిలో ఉన్నారు అధికారులు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్లు 2019 నుంచి 2022 మధ్యకాలంలో జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో ఎవరైనా అధికారుల పాత్ర ఉంటే.. వారిపై చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి. ప్రస్తుతం అధికారులు ఈ అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేశారు. అలాగే ఈ రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది.

# అమరావతికి తీపికబురు.. మరో రూ. 32,500 కోట్లు..



అమరావతి :అమరావతి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. పనుల్లో వేగం పెంచేందుకు మరో రూ. 32,500 కోట్ల నిధుల సమీకరణకు సిద్ధమైంది. ఈ మేరకు ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, నాబార్డు, ఎన్ఏబీఎఫ్ఐడీ, ఏపీపీఎఫ్‌సీల నుంచి రుణాల ద్వారా నిధులు సమకూర్చు కోవాలని సీఆర్డీఏ నిర్ణయించింది. ఇప్పటికే రూ. 26,000 కోట్ల రుణం తీసుకున్న సీఆర్డీఏ.. మరిన్ని నిధుల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీంతో అమరావతి అభివృద్ధి పనుల్లో వేగం పెరగనుంది.ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే పలు మార్గాల్లో నిధులు సేకరించి.. అనేక పనులు ప్రారంభించింది. తాజాగా మరిన్ని నిధుల సమీకరణకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా రూ. 32,500 కోట్ల నిధులు సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) ప్రణాళికలు సిద్ధం చేసింది. అందుకోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, నాబార్డు సహాత పలు ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవాలని నిర్ణయించింది. కాగా, ఇప్పటికే సీఆర్డీఏ ప్రపంచ బ్యాంకు, ఏడీబీల నుంచి రూ.15,000 కోట్ల రుణం తీసుకుంది. హడ్కో నుంచి తీసుకున్న రూ.11 వేల కోట్లతో కలిపి మొత్తం రూ.26,000 కోట్ల లోన్ తీసుకుంది. ఇప్పుడు మరిన్ని నిధుల సమీకరణ కోసం ప్రయత్నిస్తోంది.ఈ రూ. 32,500 కోట్లలో.. ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ) సంయుక్తంగా రూ. 14,000 కోట్ల రుణం మంజూరు చేయనున్నాయి. ఇక నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (ఎన్ఏబీఎఫ్ఐడీ) నుంచి రూ. 10,000 కోట్లు నిధులు సమకూరనున్నాయి. నాబార్డు రూ. 7000 కోట్లు సమకూర్చనుండగా.. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఏపీపీఎఫ్‌సీ) రూ. 1500 కోట్లు మంజూరు చేయనుంది. ఏపీపీఎఫ్‌సీ ఇవ్వనున్న లోన్‌పై ఇప్పటికే ఒప్పందం కూడా కుదిరిన విషయం తెలిసిందే.అమరావతి ప్రాజెక్టుపై ప్రపంచ బ్యాంకు మొదటినుంచి సానుకులంగానే ఉంది. రాజధాని నిర్మాణం కోసం లోన్ ఇచ్చేందుకు 2019కి ముందు నుంచే సిద్ధంగా ఉంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ హయాంలో పనులు ముందుకు సాగకపోవడం వల్ల.. ఈ ప్రక్రియ నిలిచిపోయింది. మళ్లీ కూటమి ఫ్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ప్రపంచ బ్యాంకుతో సంప్రదింపులు జరిపారు. ఈ నేపథ్యంలో రూ.15,000 కోట్లు లోన్ ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదం తెలిపింది. ఈ మొత్తంలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సంయుక్తంగా సుమారు రూ.13,500 కోట్లు ఇచ్చాయి. మిగతా రూ.1,500 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. కాగా, ఈ నిధితులతో సీఆర్డీఏ 50 పనులు చేపడుతుతోంది.రాజధాని నిర్మాణం కోసం ఇటీవల మరో రూ.14 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు కూడా ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఆసక్తి చూపించాయి. దీనికి సంబంధించిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఈ వారంలోనే కేంద్ర ఆర్థిక శాఖకు అందజేసే అవకాశం ఉంది. కేంద్రం ఓకే చెబితే.. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల బోర్డుల ఆమోదం కోసం ఫైల్ వెళ్తుంది. కాగా, ఈసారి కూడా ఈ రూ.14,000 కోట్లలో కొంత మొత్తాన్ని మ్యాచింగ్ గ్రాంట్‌గా సమకూర్చాల్సి వస్తుంది. మరి గతంలో లాగానే దాన్ని కేంద్రం ఇస్తుందా లేక రాష్ట్ర ప్రభుత్వమే భరించాలా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ రుణం మంజూరు అయితే.. రాజధాని అభివృద్ధి పనుల్లో వేగం పెరుగుతుంది.

# కృష్ణా నదిపై రూ.121 కోట్లతో హైలెవల్ వంతెన.. 1.5 కి.మీ మేర, ఈ ప్రాంతాల మధ్యే..!



అమరావతి : మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానదిపై కొత్తపల్లి నుంచి జూరాల వరకు ప్రతిష్టాత్మక హైలెవల్ వంతెన నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న జూరాల డ్యాం వంతెనపై భారీ వాహనాల రాకపోకలతో భద్రతాపరమైన ఆందోళనలు నెలకొన్న నేపథ్యంలో.. ఈ నాలుగు వరుసల అదనపు వంతెన నిర్మాణం భవిష్యత్ అవసరాలను తీర్చనుంది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల మండలం కొత్తపల్లి నుంచి ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామాన్ని కలుపుతూ కృష్ణానదిపై ఒక ప్రతిష్ఠాత్మక హైలెవల్ వంతెన నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ప్రాంతం విషయంలో స్పష్టత రావడంతో రోడ్లు, భవనాల శాఖ ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల దాఖలుకు నేడు ఆఖరి తేదీగా గడువు విధించినట్లు రోడ్లు, భవనాల శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎల్-1గా నిలిచిన గుత్తేదారులతో ఒప్పందాలు పూర్తి చేసి.. వచ్చే వేసవి కాలంలో వంతెన నిర్మాణ పనులను అధికారికంగా మొదలు పెట్టే అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న జూరాల డ్యాం వంతెనపై భారీ వాహనాల రాకపోకలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. డ్యాం వంతెనపై 10 టన్నులకు మించి వాహనాల రాకపోకలు నిషేధించినప్పటికీ.. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా సుమారు 45 టన్నుల బరువున్న వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తున్నాయి. దీని కారణంగా వంతెన బేరింగ్ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్తు అవసరాలను, డ్యాం భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగు వరుసల అదనపు వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.తొలిదశలో రూ. 84.26 కోట్ల విలువైన పనులకు రోడ్లు, భవనాల శాఖ ద్వారా టెండర్లు పిలిచారు. ఈ వంతెన నిర్మాణంతో పాటుగా.. ఆత్మకూరు వైపు, గద్వాల మండలం కొత్తపల్లి వైపు రెండువైపులా కలిపి 10.50 కి.మీ. మేర నూతన రహదారి నిర్మాణం కూడా చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన టెండర్లు రెండో దశలో పిలిచే అవకాశం ఉంది. వంతెన నిర్మాణ ప్రాంతంపై తొలుత కొంత సందిగ్ధత నెలకొంది. రేవులపల్లి వద్దనే వంతెన నిర్మించాలని అక్కడి గ్రామాల ప్రజలు కోరగా.. కొత్తపల్లి గ్రామం వద్ద నిర్మించాలని గద్వాల పట్టణంతో పాటు పలు గ్రామాల ప్రజలు పట్టుబట్టారు.భవిష్యత్తు అవసరాలను, కొత్తకోట - గద్వాల - మంత్రాలయం జాతీయ రహదారి ప్రతిపాదనలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం కొత్తపల్లి వైపు మొగ్గు చూపింది. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న ఈ జాతీయ రహదారి మంజూరైతే.. అది జూరాల వద్ద కృష్ణానది మీద వంతెన నిర్మాణంతో గద్వాలకు అనుసంధానం కానుంది. ఈ ప్రతిపాదన కూడా కొత్తపల్లి వద్ద వంతెన నిర్మాణానికి బలం చేకూర్చింది. కొత్తపల్లి-జూరాల గ్రామాల మధ్య కృష్ణానదిపై మ్నొత్తం 1.50 కి.మీ పొడవుతో దీనిని నిర్మించనున్నారు. నూతన రహదారి, బ్రిడ్జి కలిపి మ్నొత్తం అంచనా వ్యయం రూ. 121.92 కోట్లు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల మధ్య రవాణా మరింత సులభతరం కావడమే కాక, జూరాల డ్యాం వంతెనపై ఉన్న భారం కూడా గణనీయంగా తగ్గుతుంది.

# విశాఖపట్నం జిల్లాలో ఆ నియోజకవవర్గం విలీనం.. ప్రభుత్వానికి ప్రతిపాదనలు



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన వేగవంతమైంది. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఎస్ కోట (శృంగవరపుకోట) నియోజకవర్గాన్ని విజయనగరం నుంచి విశాఖపట్నం జిల్లాలో కలపాలనే ప్రతిపాదన చర్చనీయాం శమైంది. చారిత్రకంగా, లోక్‌సభ నియోజకవర్గాల పరంగా విశాఖతో అనుబంధం ఉన్న ఈ ప్రాంత ప్రజలు, విద్య, ఉపాధి, వైద్య సదుపాయాల కోసం విశాఖపైనే ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో, వారి ఆకాంక్ష నెరవేరుతుందా లేదా అన్నది చూడాలి.. ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజనపై కసరత్తు జరుగుతోంది. కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, ఆయానియోజకవర్గాల విలీనం చేయడంపై వచ్చిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో తమ నియోజకవర్గాలను పాత జిల్లాల్లోనే విలీనం చేయాలని కోరుతుంటే.. కొన్ని నియోజకవర్గాలను తమ పొరుగున ఉన్న జిల్లాల్లో విలీనం చేయాలనే డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. తాజాగా ఉత్తరాంధ్రలో ఓ ప్రతిపాదన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. విజయనగరం జిల్లాలో ఉన్న ఎస్ కోట (శృంగవరపుకోట)ను విశాఖపట్నం జిల్లాలో కలిపేయాలని కోరుతున్నారు. ఆ దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. శృంగవరపుకోట నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో కలపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నియోజకవర్గం చాలా కాలంగా విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోనే ఉంది. అయితే ఈ ప్రాంత ప్రజలు తమ నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో కలపాలని చాలా కాలంగా కోరుకుంటున్నారు. 1979లో విజయనగరం జిల్లా ఏర్పడక ముందు, శృంగవరపుకోట నియోజకవర్గంలోని అన్ని మండలాలు విశాఖపట్నం జిల్లాలోనే భాగంగా ఉండేవి. ఆ తర్వాత 2008లో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు కూడా, ఈ నియోజకవర్గం విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోనే కొనసాగింది.గత ప్రభుత్వ హయాంలో పార్లమెంటు నియోజకవర్గాల పరిధిని జిల్లాలుగా మారుస్తామని ప్రకటించింది. ఆ ప్రకటనతో శృంగవరపుకోట నియోజకవర్గం విశాఖపట్నం జిల్లాలో విలీనం చేస్తారని ప్రజలు భావించారు. అప్పుడు పునర్విభజన కమిటీకి ఈ ప్రాంతానికి చెందిన అనేకమంది ప్రముఖులు, ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. అయినా సరే గత ప్రభుత్వం ఈ నియోజకవర్గాన్ని విజయనగరం జిల్లాలోనే కొనసాగించింది. ఇప్పుడు మళ్లీ జిల్లాల పునర్విభజన కోసం కమిటీని ఏర్పాటు చేయడంతో ఎస్ కోట నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో విలీనం చేయాలని కోరుతున్నారు. వినతి పత్రాలను కూడా అందజేశారు.ఉపాధితో పాటుగా ఇంజినీరింగ్, మెడికల్ వంటి చదువుల కోసం విశాఖపట్నంవైపు ఎక్కువమంది మొగ్గు చూపుతారు. ఎస్ కోట నియోజకవర్గం విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉండడంతో విజయనగరం జిల్లాకు చెందిన మంత్రులు ఈ ప్రాంతంపై ఫోకస్ పెట్టలేకపోతున్నారు. ప్రధానంగా ఎస్ కోటకు చెందిన వారు అనారోగ్య సమస్యలతో ఆస్పత్రికి వెళితే.. అక్కడి నుంచి విజయనగరం పంపిస్తున్నారు. అక్కడికి వెళ్లిన తర్వాత విజయనగరం ఆస్పత్రి డాక్టర్లు విశాఖపట్నానికి పంపిస్తున్నారు. విశాఖపట్నం కేజీహెచ్‌కు తీసుకెళ్లాలంటే స్థానిక 108 సిబ్బంది పక్క జిల్లా నిబంధనల పేరుతో నిరాకరిస్తున్నారు. అయితే ఎస్ కోట నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో విలీనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి పత్రాలు అందజేశామని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఎస్ కోట నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ కోట నియోజకవర్గం విశాఖ జిల్లాలో విలీనం చేసే ప్రతిపాదనలపై సీసీఎల్ఏ నివేదికను సీఎం కోరడంతో.. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వివరాలు పంపించిన సంగతి తెలిసిందే.

# ఏపీలో కొత్తగా ఆర్టీసీ అతిపెద్ద బస్టాండ్.. రూ.500 కోట్లతో ఈ ప్రాంతంలోనే.. కీలక ప్రకటన

అమరావతి :తిరుపతిలో రూ.500 కోట్లతో అత్యాధునిక ఇంట్రా మోడల్ బస్సు టర్మినల్ నిర్మాణం, రూ.1.90 కోట్లతో ఆర్టీసీ ఆస్పత్రి ప్రారంభం, రూ.2 కోట్లతో విశ్రాంతి గదుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అంతేకాదు బస్సు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తిరుపతిలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా అత్యాధునిక హంగులతో రూ.500 కోట్లతో ఇంట్రా మోడల్ బస్సు టర్మినల్ (బస్టాండ్)ను నిర్మించబోతున్నామన్నారు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఈ టర్మినల్ ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఆయన తిరుపతి అలిపిరి రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ ఆస్పత్రిని ప్రారంభించారు. ఆర్టీసీ ఆస్పత్రిని రూ.1.90 కోట్లతో అధునాతన సౌకర్యాలతో నిర్మించబడిందని, ఇది ఆర్టీసీ ఉద్యోగులకు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తుందని చెప్పారు. అలాగే, శ్రీవారి దర్శనార్థం తిరుపతికి వచ్చే ఆర్టీసీ ప్రముఖులు, అధికారులు, అతిథుల కోసం రూ.2 కోట్లతో విశ్రాంతి గదులను నిర్మించామని తెలిపారు.ఆర్టీసీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆర్టీసీలో ప్రమాదాల నివారణకు చట్టాలను కఠినతరం చేస్తున్నామని, కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఫిట్‌నెస్ లేని బస్సుల విషయంలో రాజీపడేది లేదని.. ఆ బస్సుల్ని సీజ్ చేస్తున్నామన్నారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వందశాతం ప్రమాణాలున్న బస్సులు మాత్రమే రోడ్డెక్కాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే రోడ్లను గుర్తించి, అక్కడ తీసుకోవాల్సిన చర్యలపై ఆలోచిస్తున్నారు. రోడ్లు, హైవేలపై తరచుగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను "బ్లాక్‌స్పాట్స్"గా గుర్తిస్తామన్నారు. ఈ ప్రదేశాలలో ప్రమాదాలను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల విషయంలో సీరియస్‌గా ఉన్నామని.. ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే డ్రైవర్లకు నైపుణ్యం, మెళు కువలు అవసరమన్నారు. అలాగే మద్యం కుంభకోణంలో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు కక్షపూరితం కాదన్నారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు రాంప్రసాద్ రెడ్డి. తిరుపతిలో జరిగిన ఆర్టీసీ కార్యక్రమాల్లో మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో పాటుగా ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎండీ ద్వారాకా తిరుమలరావు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్లు పాల్గొన్నారు.




## మీరు గ్రేట్ సార్.. రూ. 3 కోట్ల విలువైన భూమి, రూ.2కోట్లు డబ్బు ఉచితంగా ఇచ్చారు



అమరావతి :ఏపీలోని భీమవరానికి చెందిన రిటైర్డ్ ఆదాయపు పన్ను శాఖ చీఫ్ కమిషనర్ వెంకటరామయ్య, తన భార్య జయలక్ష్మితో కలిసి పెన్నాడ అగ్రహారంలో కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వేద పాఠశాలకు రూ.5 కోట్ల భారీ విరాళం అందించారు. ఇందులో రూ.3 కోట్ల విలువైన రెండెకరాల భూమి, రూ.2 కోట్ల నగదు ఉన్నాయి. తల్లిదండ్రుల స్మృతిగా సాహిత్య పురస్కారాలు అందిస్తూ, సేవా కార్యక్రమాలు చేపడుతున్న వెంకటరామయ్య తన సొంత ప్రాంతంపై ప్రేమను చాటుకున్నారు. ఏపీకి చెందిన రాయసం వెంకటరామయ్య గొప్ప మనసు చాటుకున్నారు. కేంద్ర ఆదాయపు పన్ను శాఖలో చీఫ్ కమిషనర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఆయన స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం. వెంకటరామయ్య పశ్చిమగోదావరి జిల్లా పాలేకోడేరు మండలం పెన్నాడ అగ్రహారంలో కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో వేద పాఠశాల నిర్మాణానికి భారీ విరాళాన్ని అందజేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి భీమవరానికి చెందిన రాయసం వెంకటరామయ్య, జయలక్ష్మి భూమి, నగదు విరాళంగా అందించారు. కేంద్ర ఆదాయపు పన్ను శాఖలో చీఫ్ కమిషనర్‌గా పనిచేసి రిటైరైన వెంకటరామయ్య హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఈ వేద పాఠశాల నిర్మాణం కోసం రాయసం వెంకటరామయ్య, జయలక్ష్మి దంపతులు రూ.5 కోట్ల భారీ విరాళం ఇచ్చారు. ఇందులో భాగంగా, పెన్నాడ అగ్రహారం రైల్వేస్టేషన్ సమీపంలో రూ.3 కోట్ల విలువైన రెండెకరాల భూమిని, అలాగే రూ.2 కోట్ల నగదును వారు అందించారు. ఈ వేద పాఠశాలకు సంబంధించిన మొత్తం ప్రాజెక్టును కంచి కామకోటి పీఠం నిర్వహిస్తోంది.. వెంకటరామయ్య వారికి అండగా నిలిచి భూరి విరాళం అందజేశారు. ఈ వేద పాఠశాల నిర్మాణం ద్వారా వేద విద్యను ప్రోత్సహించాలనేది పీఠం లక్ష్యం. రాయసం వెంకటరామయ్యను అందరూ అభినందిస్తున్నారు.రాయసం వెంకట్రామయ్య వారి తల్లితండ్రుల స్మృతిగా పురస్కారం అందిస్తున్నారు. రాయంస సుబ్బారాయుడు, రాయసం మహాలక్ష్మి పేరుతో కిన్నరె ఆర్ట్ థియటర్స్ %ు% రాయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాహిత్యానికి సంబంధించినవారికి పురస్కారాలు అందజేస్తున్నారు. ఈ ఏడాది ప్రముఖ సాహితీవేత్త తటవర్తి రాజగోపబాలంకు రాయసం సుబ్బారాయుడు పురస్కారం అందించారు. అలాగే రచయిత్రి, సాహితీ విమర్శకురాలు వాడ్రేవు వీరలక్ష్మిదేవికి రాయసం మహాలక్ష్మి పురస్కారం అందజేశారు. రాయసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. తాజాగా వేద పాఠశాల నిర్మాణం కోసం పెద్ద మనసుతో భారీ విరాళాన్ని అందజేశారు. ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు రాయసం వెంకటరామయ్య. హైదరాబాద్‌లో స్థిరపడిన ఆయన తన సొంత ప్రాంతంపై ప్రేమను మాత్రం వదల్లేదు. ఎన్నో కార్యక్రమాల ద్వారా, విరాళాల ద్వారా మంచి మనసును చాటుకుంటున్నారు.

## విశాఖపట్నంతో పాటు ఆ జిల్లాలో భూ ప్రకంపనలు.. భయంతో జనం పరుగులు

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌లో భూ ప్రకంపనలు కలకలం సృష్టించాయి. విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఇవాళ తెల్లవారుజామున భూమి స్వల్పంగా కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేలుపై 3.7 తీవ్రతతో నమోదైన ఈ ప్రకంపనలు.. పది కిలోమీటర్ల లోతు నుంచి వచ్చాయని అధికారులు తెలిపారు. గతంలోనూ ఏపీలోని పలు కోస్తా జిల్లాల్లో భూ ప్రకంపనలు వచ్చిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్‌లో భూ ప్రకంపనలు కలకలం రేపాయి. విశాఖపట్నంతో పాటూగా అల్లూరి సీతారామ రాజు జిల్లాలో స్వల్పంగా భూమి కంపించిందని స్థానికులు చెబుతున్నారు. విశాఖపట్నంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున స్వల్ప భూ ప్రకంపనలతో జనాలు భయపడ్డారు. భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. గోపాలపట్నం, ఎంవీపీ కాలనీ, మురళీ నగర్, భీమిలి, పెందుర్తి, ఆరిలోవ, మాధవధార, అక్కయ్యపాలెం, హెచ్‌బీ కాలనీ, అల్లిపురం, రిషికొండ, అడవి వరం, ఎండాడలో ప్రకంపనలు వచ్చినట్లు చెబుతున్నారు. తెల్లవారుజామున 4.16 గంటలకు స్వల్ప భూప్రకంపనలు తీవ్రత కనిపించింది అంటున్నారు. అంతేకాదు అటు



సింహాచలంలో కూడా స్వల్ప భూప్రకంపనలు వచ్చాయంటు న్నారు.ప్రాథమిక సమాచారం ప్రకారం భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.0 నమోదై ఉండొచ్చని అంచనా వేయగా. వెంటనే అధికారిక ధృవీకరణ కోసం నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (%చీజూ%) పరిశీలన చేసి తీవ్రత 3.7గా ఉందని తేల్చింది. భూకంపం తక్కువ తీవ్రతతోనే ఉన్నా సరే ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అకస్మాత్తుగా సంభవించిన ఈ స్వల్ప భూ ప్రకంపనలతో నిద్ర నుంచి ఉలిక్కిపడిన జనాలు కంగారుపడ్డారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చి రోడ్లపై ఉన్నారు. మళ్లీ ఇళ్లలోకి వెళ్లడానికి భయపడ్డారు. కొద్దిసేపటి తర్వాత అందరూ మళ్లీ ఇళ్లలోకి వెళ్లారు.అల్లూరి సీతరామరాజు జిల్లాలో కూడా భూ ప్రకంపనలు వచ్చాయి. జీ మాడుగులలో స్వల్పంగా భూ ప్రకంపనలు వచ్చాయని.. ఇవాళ తెల్లవారుజామున 4:5 గంటల సమయంలో ప్రకంపనలు వచ్చాయంటున్నారు. అక్కడ కూడా భూ ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.7గా నమోదైంది. భూమి లోపల పది కిలోమీటర్ల లోతులో భూకంపం వచ్చిందని చెబుతున్నారు. ఈ ప్రభావంతోనే విశాఖపట్నంలో కూడా పలు ప్రాంతాలలో భూ ప్రకంపనలు వచ్చాయంటున్నారు. విశాఖపట్నంలో గతంలో కూడా స్వల్పంగా భూ ప్రకంపనలు సంభవించాయి. మొత్తం మీద విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భూ ప్రకంపనలు అందరిని టెన్షన్ పెట్టాయి. అంతేకాదు ఈ ఏడాది ప్రకాశం జిల్లాలో వరుసగా భూ ప్రకంపనలు వచ్చాయి. గతేడాది డిసెంబర్‌లో పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు వచ్చాయి.

## ప్రతి నెలా రూ.4 వేలు ఉచితంగా బ్యాంక్ అకౌంట్‌లో వేస్తారు.. వెంటనే దరఖాస్తు చేస్కోండి

అమరావతి : మిషన్ వాత్సల్య పథకం కింద అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు అండగా నిలుస్తున్నారు. తల్లిదండ్రుల్లో ఒకరు లేకున్నా, విడాకులు తీసుకున్నా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 18 ఏళ్ల లోపు పిల్లలు ఈ పథకానికి అర్హులు. నెలకు రూ.4 వేలు చొప్పున ఏడాదికి రూ.48 వేలు అందిస్తారు. అర్హులైన పిల్లలు దగ్గరలోని అంగన్‌వాడీ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయిజ రాష్ట్రవ్యాప్తంగా మిషన్ వాత్సల్య పథకం కింద ఇప్పటికే చాలా మంది అర్హులను గుర్తించారు. ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారుల సంఖ్యను పెంచడానికి దరఖాస్తులను స్వీకరించనున్నారు సిబ్బంది, అధికారులు. ఈ పథకంలో.. తల్లిదండ్రుల్లో ఒకరు మరణించినా, విడాకులు తీసుకున్నా, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న 18 ఏళ్ల లోపు పిల్లలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ప్రభుత్వ వసతి గృహాలు, సంరక్షణ సదనాల్లో ఉంటున్న వారికి ఈ మిషన్ వాత్సల్య పథకం వర్తించదు. ఇంట్లో ఉంటూ చదువుకునే పిల్లలు మాత్రమే ఈ పథకానికి అర్హులు.ఈ పథకం ద్వారా పిల్లలకు ఆర్థిక సహాయం అందించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తారు. అంగన్‌వాడీ కార్యకర్తలు అర్హులైన పిల్లలను గుర్తించి.. వారికి దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన సహాయం చేస్తారు. ఈ పథకం గురించి మరింత సమాచారం కోసం దగ్గరలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. మిషన్ వాత్సల్య పథకం కింద 2023 ఏప్రిల్ నుండి 2025 జనవరి వరకు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ఈ మిషన్ వాత్సల్య పథకం కింద.. అర్హులైన పిల్లలకు నెలకు రూ.4 వేలు చొప్పున ఇస్తారు. ఇలా ఏడాదికి రూ.48 వేలు సంరక్షకుడు, లబ్ధిదారుడి జాయింట్ అకౌంట్‌లో జమ చేస్తారు.ఈ మిషన్ వాత్సల్య పథకం కింద ప్రయోజనం పొందాలంటే, లబ్ధిదారులు తమకు దగ్గరలోని అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తకు దరఖాస్తు చేసుకోవాలి. దరఖా స్తుతో పాటు కొన్ని ముఖ్యమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. పిల్లల జనన ధ్రువీకరణ పత్రం (బర్త్ సర్టిఫికెట్) తప్పనిసరిగా ఉండాలి. అయితే తల్లిద ండ్రులలో ఎవరైనా మరణించి ఉంటే, వారి మరణ ధ్రువీకరణ పత్రం కూడా కావాలి. ఒకవేళ తల్లిదండ్రులు విడాకులు తీసుకుంటే..దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం కూడా సమర్పించాలి. తల్లి లేదా తండ్రి, సంరక్షకుని ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి.. కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతా వివరాలు, పిల్లల స్టడీ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫోటోలను కూడా దరఖా స్తుతో పాటు అందజేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పత్రాలన్నీ సమర్పిస్తే.. దరఖాస్తును పరిశీలించి.. అన్నీ సరిగ్గా



ఉంటేనే పథకం వర్తిస్తుంది. పట్టణాల్లో తల్లి/తండ్రి/సంరక్షకుని ఆదాయం ఏడాదికి రూ.96 వేలు మించి కూడదని అధికారులు తెలిపారు. అదే గ్రామాల్లో అయితే రూ.72 వేలకు ఆదాయం మించి ఉండకూడదు. అలాగే 'ఆఫ్టర్ కేర్ పథకం కింద ఉన్నత విద్య అభ్యసించే ఎయిడ్స్ బాధితులు (18 ఏళ్లు పైబడిన తల్లి/తండ్రి లేనివారు) అర్హులు' అని అధికారులు తెలిపారు. ఒకవేళ అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పైన తెలిపిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## ఏపీ ప్రజలకు మరో గుడ్‌న్యూస్.. హైదరాబాద్ వెళ్లే పని లేకుండా.. రూ.4,260 కోట్లతో!

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా దొనకొండలో రూ.4,260 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ క్యాన్సర్ సెంటర్ 'చున్ జియోంగ్ ఉన్ చల్లా క్యాన్సర్ సెంటర్' నిర్మించనున్నారు. దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఫోరం, చల్లా గ్రూప్, ఒమెక్సా బయాలజీస్, మేస్, ఐ హోల్డింగ్ సంస్థలు సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టనున్నాయి. ఈ సెంటర్ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ, చికిత్సతో పాటు 1,500 పడకల ఆసుపత్రి, మెడికల్ స్కూల్ వంటి అనేక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమైన గమనిక.. ఇకపై హైదరాబాద్ వెళ్లే పనిలేదు. అంతర్జాతీయ క్యాన్సర్ సెంటర్ ఏపీలోనే ప్రారంభంకానుంది. దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఫోరం ఛైర్మన్ పీటర్ చున్, ప్రకాశం జిల్లా దొనకొండలో సుమారు రూ.4,260 కోట్ల (480 మిలియన్ డాలర్ల) వ్యయంతో 25 ఎకరాల్లో 'చున్ జియోంగ్ ఉన్ చల్లా క్యాన్సర్ సెంటర్'ను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఫోరం, చల్లా గ్రూప్, ఒమెక్సా బయాలజీస్, మేస్, ఐ హోల్డింగ్ సంస్థలు సంయుక్తంగా చేపట్టనున్నాయి. విజయవాడలో జరిగిన సమావేశంలో ఈ సంస్థల ప్రతినిధులు ప్రపంచస్థాయి క్యాన్సర్ సెంటర్ నిర్మాణానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.ప్రపంచస్థాయి ప్రమాణాలతో క్యాన్సర్ సెంటర్‌ను నిర్మించడానికి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. పీటర్ చున్, చల్లా గ్రూప్ అధినేత చల్లా ప్రసాద్ సూచనతో.. చెన్నైలో క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించిన తర్వాత, తమ సేవలను ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించాలని నిర్ణయించుకున్నారు. అనుమతులు రాగానే నిర్మాణ పనులు మొదలుపెడతామని తెలిపారు. ఈ స్మార్ట్ మెడికల్ సిటీ ప్రాజెక్టులో భాగంగా క్యాన్సర్ నిర్ధారణతో పాటుగా చికిత్స అందిస్తారు. అలాగే ఇక్కడ కంగా 1,500 పడకల ఆసుపత్రి, మెడికల్ స్కూల్, ఆరోగ్య సాంకేతిక కేంద్రం, క్యాన్సర్ మ్యూజియం, బొటానికల్ గార్డెన్, హెలిపోర్ట్, హోటల్, నివాస సముదాయాలు, పార్కులు వంటి అనేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా 4 వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి చల్లా గ్రూప్ అధినేత చల్లా ప్రసాద్ సూచన కీలకమని పీటర్ చున్ అన్నారు. ప్రకాశం జిల్లా వాసిగా ఈ ప్రాంతంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని చల్లా గ్రూప్ ఛైర్మన్ చల్లా ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో మరికొన్ని ప్రాజెక్టులు ఏర్పాటు సిద్ధమన్నారు. పేదలకు మేలు చేసేలా అత్యాధునిక వైద్య సదుపాయాలతో క్యాన్సర్ సెంటర్‌ను నిర్మిస్తామన్నారు ఒమెక్సా కో ఫౌండర్ డాక్టర్ రాజన్ గార్గ్. 'ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తాం.. ఏపీతో పాటుగా తెలంగాణలోని పేదలకు ఈ క్యాన్సర్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుంది' అన్నారు.ఈ క్యాన్సర్ అంతర్జాతీయ క్యాన్సర్ సెంటర్ అందుబాటులోకి వస్తే ఏపీ ప్రజలు హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదు. ఇక్కడే క్యాన్సర్ చికిత్స తీసుకోవచ్చు. ఇప్పటికే బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు దిశగా అడుగులు పడ్డాయి. రెండు నెలల క్రితం ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన కూడా పూర్తి చేశారు. మొత్తం మీద క్యాన్సర్ ట్రీట్మెంట్ ఏపీలోనే దొరికేలా అడుగులు పడుతున్నాయి.

## తిరుపతి, విశాఖలో ఇంజినీరింగ్ కాలేజీలు కొనుగోలు చేసిన తెలంగాణ మాజీ మంత్రి.. పెద్ద ప్లానింగే

అమరావతి : తెలంగాణ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తన విద్యా సంస్థలను దేశవ్యాప్తంగా విస్తరించే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన తిరుపతిలో ఒక ఇంజినీరింగ్ కళాశాలను కొనుగోలు చేశారు. దేశమంతా తన కాలేజీలు విస్తరించేలా.. అలాగే తెలంగాణలో కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నట్లు చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ అడుగులు వేస్తున్నట్లు మల్లారెడ్డి తెలిపారు.చామకూర మల్లారెడ్డి అలియాస్ మల్లన్న.. తెలంగాణ పొలిటీషియన్. అంతేకాదు తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని పేరు. ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎంత ఫేమస్సో.. ఆయన సరదా మాటలు, పంచ్ డైలాగులు కూడా బాగా ఫేమస్. ప్రస్తుతం ఆయన మేడ్చల్ నియోజకవర్గ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. మల్లారెడ్డి తెలంగాణలో విద్యా సంస్థల్ని నడుపుతున్నారు. డీమ్డ్ యూనివర్శటీలు. ఇంజినీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, స్కూల్స్ ఉన్నాయి. అయితే మల్లారెడ్డి తన విద్యా సంస్థల్ని దేశ మొత్తం విస్తరించే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన తొలి అడుగు వేశారు.. అది కూడా ఏపీలో కావడం విశేషం.ఏపీలో తన విద్యా



సంస్థల్ని విస్తరించే దిశగా అడుగు పడింది. మాజీ మంత్రి మల్లారెడ్డి ఇవాళ తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా వేంకటేశ్వరుడి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల మాజీ మంత్రి మల్లా రెడ్డి కీలక ప్రకటన చేశారు. తాను తిరుపతిలో ఇటీవలే శ్రీ ఇంజినీరింగ్ కాలేజీని కొనుగోలు చేసినట్లు తెలిపారు. విశాఖపట్నంలో ఇటీవలే ఓ కాలేజీని కొనుగోలు చేశానని.. తిరుపతిలో సోమవారం రోజు కాలేజీని కొనుగోలు చేశానని, రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఆ తిరుమల శ్రీవారి దయతో తాను దేశమంతా యూనివర్సిటీలు, కాలేజీలు పెట్టబోతున్నట్లు చెప్పుకొచ్చారు. అంతేకాదు తెలంగాణలో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. అయితే మల్లారెడ్డి తిరుపతిలో శ్రీ కాలేజీని కొనుగోలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తిరుపతిలో శ్రీ కాలేజీని కొనుగోలు చేసిన మల్లారెడ్డి.. అక్కడ మల్లారెడ్డి బ్రాండ్‌తో విద్యా సంస్థను నడపాలని భావిస్తున్నారట. ఏపీలో మాత్రమే కాదు ఇతర రాష్ట్రాల్లో కూడా విద్యాసంస్థల్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నారట. గతంలో ఉన్న కాలేజీలను కొనుగోలు చేయడంతో పాటుగా కొత్తగా కూడా కొన్ని విద్యా సంస్థల్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారట. తాను ప్రజా సేవ చేయడానికి యూనివర్శిటీలు, కాలేజలు నడిపిద్దామనుకుంటున్నట్లు ఇటీవల మల్లారెడ్డి చెప్పుకొచ్చారు. పాల మల్లారెడ్డిని కాస్త విద్యావేత్తగా ఎదిగానని.. దేశవ్యాప్తంగా డీమ్డ్ వర్సిటీలు, ఆస్పత్రులు స్థాపించి పేద ప్రజలకు విద్య, వైద్యాన్ని అందిస్తానన్నారు. మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చెప్పినట్లుగానే విద్యా సంస్థల విస్తరణ చేపట్టారు.

# Canada Tightens Student Visa Rules, Rejects 3 In 4 Indian Applicants




Canada's latest changes to international student permits is notably impacting Indian applicants. The Government data reveals a significant drop in the number of study permits issued to Indian students, once a major group in Canada.The Immigration Department reported that 74% of study permit applications from India were rejected in August 2025. This is a stark increase from the 32% rejection rate in the same month last year. Overall, nearly 40% of all study permit applications were denied, with 24% of those from China also turned down.India has been Canada's largest source of international students for over ten years. However, it now faces the highest refusal rate among countries with more than 1,000 approved applicants. The number of Indian applicants dropped sharply from 20,900 in August 2023 to just 4,515 in August 2025, according to a report in ANI.This rise in visa refusals coincides with ongoing diplomatic tensions between Canada and India. Former Prime Minister Justin Trudeau accused India of involvement in a Canadian citizen's death in Surrey, British Columbia, which India has consistently denied.In 2023, Canadian authorities discovered around 1,550 fraudulent study permit applications linked to fake acceptance letters, mostly from India. Last year alone, an enhanced verification system flagged over 14,000 potentially fraudulent documents across all applications.In response to these findings, Canada's immigration department tightened verification processes and increased financial requirements for applicants. The Indian Embassy acknowledged the increased rejection rate but stated that issuing study permits "is Canada's prerogative."The University of Waterloo has experienced a two-thirds decline in Indian student enrolments over the past three to four years. Ian VanderBurgh, associate vice-president of strategic enrolment management at the university, attributed this drop to government caps on foreign student visas.Other universities like the University of Regina and the University of Saskatchewan have reported similar declines. Jaspreet Singh from the International Sikh Students Association noted that earlier encouragements for newcomers to "Study, work, stay" have diminished.Ottawa is seeking new powers to cancel groups of temporary visas over fraud concerns related to India and Bangladesh. Internal documents obtained by CBC News revealed that Immigration Canada formed a working group with US partners to detect fraudulent visa applications.The proposed authority is part of Bill C-12 within a broader border legislation package called Bill C-2. However, this measure has alarmed over 300 civil society groups who fear it could lead to mass deportations.Enhanced verification measures have slowed processing times for temporary resident visa (TRV) applications from India. Processing times increased from an average of 30 days in July 2023 to 54 days a year later. Approvals fell as resources shifted towards fraud checks.By July 2024, nearly 1,900 Indian applicants received procedural fairness letters outlining their rights and legal options due to further questioning flags. IRCC stated that proposed powers are not aimed at any specific group or situation and decisions would not be made unilaterally.The developments come as Ottawa seeks improved relations with New Delhi after diplomatic strains. Prime Minister Narendra Modi's visit during the June G7 summit signalled a thawing relationship between both countries' leaders expressing desires for rebuilding ties.In August, new high commissioners were appointed between Canada and India capitals as part of efforts towards mending relations amid ongoing discussions about potential impacts on bilateral relations due to proposed visa powers according Global Affairs' response awaited by CBC News.

# US Bars Over Truck 7000 Drivers Over English Proficiency Tests, Indians Hit Hard



A newly reinstated federal rule mandating rigorous English proficiency tests for commercial truck drivers in the United States is sparking alarm among the industry and immigrant communities, with thousands of drivers, particularly those of Indian origin, being taken off the road.The measure, reinforced by an executive order from the Trump administration in May, requires commercial drivers to demonstrate sufficient English skills to read road signs, converse with the public, and communicate effectively with law enforcement. Critics argue the sudden, strict enforcement unfairly targets immigrant workers, threatening to exacerbate an existing national truck driver shortage.Data released by the Federal Motor Carrier Safety Administration (FMCSA) and analyzed by The Washington Post indicates that since June, over 6,000 commercial truckers have been placed "out-of-service" following roadside English-language checks. Transportation Secretary Sean P. Duffy confirmed the escalating numbers, stating last week on X that 7,248 drivers had been grounded as of October 2025, The Times of India reported.Indian-origin drivers, who constitute a significant portion of the U.S. commercial trucking workforce, are disproportionately affected. The stricter enforcement gained traction following a fatal road incident in Florida. The driver involved, Harjinder Singh, 28, originally from India, failed a post-accident English assessment, correctly answering only two of twelve questions. Singh has pleaded not guilty to vehicular homicide charges, but the high-profile case has been cited by federal officials to justify the crackdown.Driver groups, including the Sikh Coalition, have labeled the policy a targeted effort to remove immigrants, stating it is "an effort to remove approximately 194,000 non-domiciled drivers from the workforce." Many Indian drivers, especially older immigrants, are concerned that they may lose their jobs as rapidly as the rules are being enforced.Subjective Testing: Industry experts are questioning the fairness and consistency of the roadside tests. "English proficiency is such a subjective standard," said Brandon Wiseman, president of Trucksafe Consulting, highlighting the lack of clear, consistent assessment criteria.Training Response: In response to the high failure rate, commercial driving schools are quickly adapting. Eli Soler, who runs a Miami-based school, confirmed he has added mock English tests to his classes to prepare drivers for the stringent roadside checks.Despite the industry backlash, Secretary Duffy firmly defended the policy, arguing it is an essential safety measure: "Americans are a lot safer on roads alongside truckers who can understand and interpret our traffic signs." The Department of Transportation is also leveraging financial pressure to ensure compliance, announcing that California stands to lose over $40 million in federal funding for refusing to enforce the rule, with Duffy calling out the state for its refusal to ensure "big rig drivers can read our road signs."While officials argue the policy enhances public safety, critics maintain that there is no clear data linking English proficiency to accident rates. The economic impact on a critical supply chain industry and the livelihood of immigrant drivers, particularly from the Indian and Latino communities, remains a significant and growing concern.

# DMK Moves SC Against SIR Of Tamil Nadu Electoral Rolls, Calls It 'De Facto NRC' Exercise



The Dravida Munnetra Kazhagam (DMK) in Tamil Nadu has approached the Supreme Court, contesting the Election Commission of India's (ECI) directive for a Special Intensive Revision (SIR) of electoral rolls in the state. The petition, submitted by R.S. Bharathi, a party leader and former Rajya Sabha MP, accuses the move as "arbitrary, unreasonable, and violative of the Constitution".Filed under Article 32 of the Constitution, the plea seeks to annul the ECI's order from October 27. This order extended the SIR process—initially started in Bihar in June—to several states, including Tamil Nadu, Gujarat, Kerala, and Uttar Pradesh. The petition argues that if these orders remain unchallenged, they could unjustly disenfranchise millions of voters.The DMK's plea claims that the ECI's decision breaches Articles 14, 19, 21, 325, and 326 of the Constitution. It also contravenes provisions of the Representation of the People Act, 1950 and the Registration of Electors Rules, 1960. The petition describes this exercise as "a colourable exercise of power", likening it to a "de facto National Register of Citizens (NRC)" by imposing citizenship-like proof burdens on registered voters."The Respondent (Election Commission of India) does not have the power to assess the citizenship of individuals… By imposing citizenship-like burdens of proof, the SIR appears to be acting beyond its statutory purpose," states the plea, according to a report in the IANS. It further notes that Tamil Nadu had already completed a Special Summary Revision of its electoral rolls in January 2025.

# Shocking Story: 3 Sisters From Same Family Die In Chevella!

As we had reported earlier in the day today, a horrifying bus crash that happened at the Chevella Highway has created a bloodbath. As many as 24 victims have died in this accident and there's an insane amount of horrifying stories associated with the same.Now it is being established that three sisters belonging to the same family have sadly passed away in this accident, and here is a look into the story.The 3 deceased sisters are Nandini, Sai Priya and Thanusha were the daughters of Yellaiah Goud and Ambika, who runs a private travel agency in Tandur. The couple has four daughters and one son.Their eldest daughter, Anusha, was recently married on October 17. The second daughter, Thanusha, was pursuing an MBA, while the third daughter, Sai Priya, was in her final year of degree at Koti Women's College in Hyderabad. The youngest, Nandini, was a first-year degree student.On Sunday morning, the three sisters were supposed to return to their hostel in Hyderabad by train, but they missed the train. Their father then dropped them at the Tandur RTC bus stand and were travelling on this Hyderabad-bound bus.Just days after joyfully celebrating their elder sister's wedding, tragedy struck the family, plunging them into deep sorrow and grief.



# What A Story: Indian School Friends Become Millionaires!



In what could be considered an extremely remarkable story, a trio of Indian friends have become millionaires and here's a look into their story.Indian-American friends Adarsh Hiremath and Surya Midha have become the world's youngest self-made billionaires at just 22, according to reports.Along with their high school friend Brendan Foody, they co-founded Mercor, an AI-driven recruitment startup based in San Francisco. The company connects employers with developers using advanced AI matching technology.The trio, who met at Bellarmine College Preparatory in San Jose, launched Mercor while still in college. After its rapid success, Adarsh dropped out of Harvard University, and Surya left Georgetown University to focus fully on building the company.Mercor recently raised around $350 million, valuing the firm at nearly $10 billion, a milestone that turned the young founders into billionaires on paper.Mercor's innovative approach to automating global hiring has attracted major investors and placed the founders in global headlines. Their story has inspired many young entrepreneurs worldwide, showing how innovation, risk-taking, and a focus on AI technology can create massive opportunities.Although some experts point out that startup valuations may fluctuate, the rise of Hiremath and Midha stands as a symbol of the growing influence of Indian-origin talent in the global tech and business landscape.

# Telugu Student Dies Of Heart Attack in USA



In the recent past, we have been hearing several fertilities involving the Telugu community in the United States and we have another shocking addition to the list in the form of the passing of a Telugu student.A tragic incident has shocked the Telugu community in the United States. Sai Nithin, a 29-year-old student from Vijayawada, died of a sudden cardiac arrest in his sleep in Lima, a remote area near Houston, Texas. Reports say the young man collapsed after falling from his bed around 3:30 AM.Sai Nithin had recently completed his Master's degree in Computer Science from Lamar University and was staying in the U.S. on OPT and preparing to begin his professional career. His untimely death has left family, friends, and fellow students heartbroken.Nithin was the only son of a single mother in Vijayawada, who is now facing immense emotional and financial distress. The Telugu community in Houston has stepped forward to help, raising funds to send his mortal remains back to India for final rites.This heartbreaking incident has once again highlighted the growing health concerns among young students living abroad under academic and work-related stress.

# Noida's Mark Hopital Sealed, License Suspended After Oxygen Pipeline Explodes Twice in 15 Hrs




Noida, November 4: Panic gripped Noida's Mark Hospital located in Sector 66 after two consecutive explosions in the oxygen pipeline of Mark Hospital left patients and staff terrified. The shocking back-to-back blasts, reported on Sunday and Monday, have now forced authorities to seal the hospital and suspend its licence. According to health officials, the first blast occurred around noon on Sunday, triggered by a suspected short circuit near the ICU on the ground floor of the 49-bed hospital. Barely 24 hours later, the second explosion rocked the facility on Monday evening, sending shockwaves through the area and sparking immediate evacuation efforts.Within minutes, teams led by Chief Medical Officer Dr. Narendra Kumar, Deputy CMO Dr. Chandan Soni, and Health Department Advisor Shweta Khurana reached the scene to take control of the situation.Patients, many of them in critical condition, were rushed out of the hospital amid chaos and confusion. Several were shifted to Kailash Hospital and Om Hospital, officials said. One patient continues to be in intensive care, while two others have been referred to Delhi for treatment.Terming the incident a serious case of negligence, DCMO Dr. Soni confirmed that the hospital's licence has been suspended. "The management failed to ensure basic safety protocols despite the first blast," he said, adding that a joint committee has been constituted to investigate the cause of the repeated explosions.What was meant to be a place of healing turned into a danger zone twice in two days - leaving residents shaken and questions mounting over hospital safety standards in the city.

# BMC Poll Dates Expected at 4 PM: Election Commission to Hold Press Meet




The Maharashtra Election Commission is expected to announce the much-awaited dates for the Brihanmumbai Municipal Corporation (BMC) and other local body elections at 4 PM on Tuesday. State Election Commissioner Dinesh Waghmare will address a press conference in Mumbai to make the official declaration, ending months of speculation over the poll schedule. The announcement comes amid political tensions, with opposition parties demanding a delay in the polls over alleged irregularities in the voter list being used for the elections. The list, updated as of July 1, has been accused of containing duplicate and bogus entries.The Shiv Sena (UBT) has gone a step further, claiming it will approach the court with evidence of discrepancies. However, election officials noted that once the poll schedule is announced, judicial intervention may be limited, as the election process would be in motion.Adding to the political heat, senior NCP leader Dilip Walse Patil created a stir on November 3 when he claimed that the Zilla Parishad elections could be held on December 15 and municipal corporation polls on January 15 - even before the Election Commission made any official announcement.Walse Patil, a key leader of the Ajit Pawar-led NCP faction, which is part of the BJP-led Mahayuti government, said that the Supreme Court had set January 31, 2026, as the final deadline for completing all local body elections."As per my information, the Zilla Parishad elections could be held on December 15 and civic polls on January 15. The entire election process will conclude before January 31," Walse Patil stated in a video that has since gone viral.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# కెప్టెన్‌గా జితేశ్ శర్మ.. భారత జట్టు ఇదే!



రైజింగ్ స్టార్స్ ఆసియాకప్ 2025 టోర్నీ 2025లో బరిలోకి దిగే భారత-ఏ జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. టీమిండియా యువ వికెట్ కీపర్ జితేశ్ శర్మను కెప్టెన్‌గా నియమించింది. నమన్ ధీర్ అతనికి డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. ఈ జట్టులో టీమిండియా టీనేజ్ సెన్సేషన్ 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీతో పాటు ఐపీఎల్ స్టార్స్ ప్రియాన్ష్ ఆర్య, నెహాల్ వధేరా, రమణ్‌దీప్ సింగ్, సుయాష్ శర్మ చోటు దక్కించుకున్నారు. తెలుగు తేజం షేక్ రషీద్‌కు స్టాండ్‌బై ప్లేయర్ల జాబితాలో చోటు దక్కింది.ఐపీఎల్ 2025 సీజన్‌లో జితేష్ శర్మ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ఫినిషర్‌గా మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు కనబర్చి ఆ జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చిన జితేష్ శర్మ.. ఇటీవల హొబర్ట్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లోనూ 22 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ వరుస ప్రదర్శనల నేపథ్యంలో భారత సెలెక్టర్లు అతనికి కెప్టెన్‌గా ప్రమోషన్ ఇచ్చారు.ఈ ఎమర్జింగ్ స్టార్స్ టోర్నీ నవంబర్ 14 నుంచి 23 వరకు దోహా వేదికగా జరగనుంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, శ్రీలంక ఏ జట్లతో పాటు అసోసియేట్ దేశాలైనా ఒమన్, యూఏఈ, హాంగ్ కాంగ్ కూడా బరిలోకి దిగనున్నాయి. టీ20 ఫార్మాట్‌లో జరగనున్న ఈ టోర్నీలో మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. రెండు గ్రూప్‌ల నుంచి టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్ ఆడనున్నాయి. సెమీఫైనల్స్‌లో గెలిచిన జట్లు టైటిల్ పోరులో పాల్గొననున్నాయి. ఈ టోర్నీలో భాగంగా దాయాదీ దేశాలు భారత్, పాకిస్థాన్‌లు మరోసారి తలపడబోతున్నాయి. పాకిస్థాన్, యూఏఈ, ఒమన్‌లతో భారత్ గ్రూప్-బీలో ఉంది.తుది జట్లు: ప్రియాన్ష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, నెహాల్ వధేరా, నమన్ ధీర్ (వైస్ కెప్టెన్), సూర్యాంశ్ షేడ్జ, జితేష్ శర్మ (కెప్టెన్) (వికెట్ కీపర్), రమణ్దీప్ సింగ్, హర్ష్ దూబే, అశుతోష్ శర్మ, యశ్ ఠాకూర్, గుర్జప్నీత్ సింగ్, విజయ్ కుమార్ వైశాక్, యుధ్వీర్ సింగ్ చారక్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), సుయష్ శర్మ.స్టాండ్-బై ఆటగాళ్లు: గుర్నూర్ సింగ్ బ్రార్, కుమార్ కుశాగ్ర, తనుష్ కొటియన్, సమీర్ రిజ్వీ, షేక్ రషీద్.

# కోహ్లీ, రోహిత్ కాదు.. అతనే నా ఫేవరేట్ క్రికెటర్: శ్రీచరణి

దిగ్గజ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని టీమిండియా మహిళల జట్టు లెఫ్టార్మ్ స్పిన్నర్ నల్లపురెడ్డి శ్రీచరణి తెలిపింది. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌ల వీడియోను లెక్కలేనన్ని సార్లు చూశానని చెప్పింది. యువరాజ్ సింగ్‌లా సిక్స్‌లు కొట్టడం తన కోరిక అని ఈ కడప అమ్మాయి తన మనసులోని మాటను బయట పెట్టింది.మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టులో నల్లపు రెడ్డి శ్రీచరణి కీలక సభ్యురాలు. ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ అద్వితీయమైన ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. అత్యుత్తమ ప్రదర్శన(3/41). దీప్తి శర్మ(19) తర్వాత భారత తరఫున సెకండ్ హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచింది.ప్రత్యర్థికి పరుగులివ్వకుండా కట్టడి చేయడం శ్రీచరణి ప్రత్యేకత. ఫైనల్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పూర్తిగా శ్రీచరణిపైనే ఆధారపడింది. ఒక ఎండ్‌లో శ్రీ చరణితో కట్టడిగా బౌలింగ్ చేయించి.. మరో ఎండ్‌లో వికెట్ల కోసం హర్మన్ ప్రయత్నించింది. సౌతాఫ్రికా బ్యాటర్ బోష్‌ను శ్రీ చరణి డకౌట్‌గా పెవిలియన్ చేర్చిన తీరు అద్భుతం. 21 ఏళ్ల వయసులోనే ఎలాంటి ఒత్తిడి లేకుండా సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేసిన శ్రీ చరణి అందర్నీ ఆశ్చర్యపరిచింది.ఈ టోర్నీ ప్రారంభానికి ముందు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో శ్రీ చరణి తన ఆరాధ్య క్రికెటర్ ఎవరో చెప్పింది. యువరాజ్ సింగ్‌తో పాటు స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా తన ఫేవరేట్ క్రికెటర్లని తెలిపింది. 'క్రికెట్‌లో యువరాజ్ సింగ్, స్మృతి మంధాన, హర్మన్, జెమీమా అంటే నాకు చాలా ఇష్టం. యువరాజ్ సింగ్ ఆరు బంతుల్లో ఆరు సిక్సులు కొట్టిన వీడియో అయితే ఇప్పటివరకు ఓ లక్ష సార్లు చూడొచ్చు. ఎప్పటికైనా యువరాజ్ సింగ్‌లా సిక్సర్లు కొట్టాలనేది నా కోరిక. ప్రస్తుతానికైతే బౌలింగ్ పైనే ఫోకస పెట్టాను. జట్టు అవసరానికి తగ్గట్టు బ్యాటింగ్‌లోనూ సత్తా చాటడానికి ప్రయత్నిస్తాను.'అని చెప్పుకొచ్చింది.ఆంధ్రప్రదేశ్, కడప జిల్లాలోని యర్రంపల్లి గ్రామానికి చెందిన శ్రీచరణి అనూహ్యంగా క్రికెట్‌వైపు అడుగులు వేసింది. ఆమె జీవిత ప్రయాణం గురించి వింటే ప్రపంచకప్ గెలిపించడానికే ఆమె క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుందా అనిపిస్తోంది. శ్రీ చరణి తొలుత ఖోఖోలో జాతీయస్థాయిలో రాణించింది. అథ్లెటిక్స్‌లోనూ అవకాశం అందుకుంది. కానీ పదోతరగతి చదువుతున్న సమయంలో క్రికెట్‌పై ఉన్న మక్కువతో ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంది. ముందుగా తన నిర్ణయాన్ని తండ్రి చంద్రశేఖర రెడ్డి, తల్లి రేణుక వ్యతిరేకించారు. కానీ కూతురు పట్టుదల చూసి ఆ దిశగా ప్రోత్సహించారు.

# ఎల్లమ్మ ఆడియన్స్ కే విసుగొచ్చింది..?



బలగం వేణు ఎల్లమ్మ సినిమా విషయంలో జరుగుతున్న పరిణామాలు ఆడియన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తున్నాయి. బలగం హిట్ అవ్వడంతో ఈసారి కాస్త భారీగా ఒక మంచి ఎమోషనల్ మూవీ అది కూడా డివోషనల్ టచ్ ఇచ్చే సినిమా చేయాలని అనుకున్నాడు వేణు యెల్దండి. ఐతే ఆ సినిమా హీరో విషయంలో ఇప్పటికీ ఒక స్పష్టత రాలేదు. ముందు హీరోగా నితిన్ పేరు వినిపించింది.. ఐతే కొన్ని కారణాల వల్ల నితిన్ ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. నితిన్ ప్లేస్ లో శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ ఇలా చాలామంది పేర్లు వినిపించాయి.రీసెంట్ గా దేవి శ్రీ ప్రసాద్ ఈ ప్రాజెక్ట్ తో హీరోగా చేస్తున్నాడని హడావిడి చేశారు. సినిమా హీరో కం=మ్ మ్యూజిక్ డైరెక్టర్ గా డి.ఎస్.పి అటెంప్ట్ చేయడానికి రెడీ అయ్యాడని అన్నారు. కానీ ఇప్పుడు మళ్లీ దేవి శ్రీ ఎల్లమ్మ సినిమాకు కేవలం మ్యూజిక్ మాత్రమే ఇస్తున్నాడు హీరోగా చేయట్లేదని అంటున్నారు. ఎల్లమ్మ సినిమాలో లీడ్ యాక్టర్ ఎవరన్నది ఒక మిలియన్ డాలర్ ప్రశ్న గా మారింది.తన సినిమా కాస్టింగ్ విషయంలో దిల్ రాజు ఎప్పుడు పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వెళ్తుంటారు. అలాంటిది ఈసారి మాత్రం ఎల్లమ్మ విషయంలో ఎందుకో సరైన డెసిషన్ తీసుకోలేకపోతున్నారు. బలగం తో ప్రేక్షకులను ఆకట్టుకున్న వేణు రెండో సినిమాను పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వస్తాడని అనుకుంటే ద్వితీయ విఘ్నం దాటేందుకు వేణుకి చాలా పరీక్షలో ఎదురవుతున్నట్టు ఉన్నాయి.డి.ఎస్.పి కాదంటే ఇంతకీ ఎల్లమ్మలో హీరోగా నటించేది ఎవరు. అసలు వేణు, దిల్ రాజు ఎల్లమ్మ గురించి ఏం థింక్ చేస్తున్నారు అన్నది అర్థం కావట్లేదు. సినిమాలో హీరోయిన్ గా అయితే కీర్తి సురేష్ ఫిక్స్ అయ్యింది. ఆల్రెడీ విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ తో కీర్తి సురేష్ అలరించేందుకు వస్తుండగా ఆ సినిమాతో పాటు అదే బ్యానర్ లో రాబోతున్న ఎల్లమ్మ కోసం కూడా ఆమెనే తీసుకున్నారు. ఎల్లమ్మ సినిమా గురించి బయట జరుగుతున్న డిస్కషన్స్ మొదట్లో కాస్త క్రేజ్ తెచ్చుకున్నా ఇంకా ఇంకా అదే కన్ ఫ్యూజన్ కొనసాగడం వల్ల సినిమాపై ఉన్న పాజిటివిటీ కోల్పోతుందని చెప్పొచ్చు. మరి మేకర్స్ సాధ్యమైనంత వరకు సినిమా అప్డేట్స్ ఇచ్చి షూటింగ్ షురూ చేస్తేనే బాగుంటుందని అనిపిస్తుంది.నితిన్ నుంచి దేవి శ్రీ ప్రసాద్ దాకా వచ్చిన ఎల్లమ్మ సినిమాలో హీరో ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. ఐతే స్క్రిప్ట్ బాగా కుదరడంతో సినిమాను నెక్స్ట్ లెవెల్ లో తీయాలన్న ప్లానింగ్ లో ఉన్నారు దిల్ రాజు. కానీ సినిమాకు ఎవరో ఒకరిని లీడ్ హీరోగా ఫిక్స్ చేసి స్టార్ట్ చేస్తే మళ్లీ ప్రమోషన్స్ తో సినిమాపై క్రేజ్ తీసుకొచ్చే అవకాశం ఉంటుంది.

# గర్ల్‌ఫ్రెండ్ మరో చి.ల.సౌ అవుతుందా?



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా లీడ్ రోల్ లో నటించిన తాజా సినిమా ది గర్ల్ ఫ్రెండ్. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ది గర్ల్ ఫ్రెండ్ నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. టాలీవుడ్ నటుడు, డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ ఈ మూవీకి దర్శకత్వం వహించారు.నటుడిగా రాహుల్ మంచి పెర్ఫార్మర్ అని అందరికీ తెలుసు. అప్పటివరకు నటుడిగా ఉన్న రాహుల్ ఉన్నట్టుండి మెగా ఫోన్ పట్టి సుశాంత్ హీరోగా చి.ల.సౌ అనే సెన్సిటివ్ సినిమాను తీసి అందరినీ ఆ సినిమాతో ఆకట్టుకున్నారు. చి.ల.సౌ తో రాహుల్ లో మంచి డైరెక్టర్ ఉన్నాడని అందరూ భావించారు. అందరిలానే అనుకున్న కింగ్ నాగార్జున రాహుల్ కు ఓ ఛాన్స్ ఇచ్చారు.రాహుల్ కు ఛాన్స్ ఇవ్వడమే కాకుండా అతని దర్శకత్వంలో చేసే సినిమాకు మన్మథుడు2 అనే టైటిల్ ను ఇచ్చి డైరెక్టర్ గా రాహుల్ ను నెక్స్ట్ పొజిషన్ కు తీసుకెళ్దామనుకుంటే ఆ సినిమా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ డిజాస్టర్ గా నిలిచింది. మన్మథుడు2 ఫ్లాపవడంతో రాహుల్ ఆ తర్వాత వెంటనే సినిమా చేయలేదు. ఎంతో టైమ్ తీసుకుని ఓ కథను రాసుకుని స్క్రిప్ట్ ను డెవలప్ చేసుకుని దాన్ని రష్మికకు చెప్పి ఒప్పించి గర్ల్ ఫ్రెండ్ ను పట్టాలెక్కించారు.రష్మిక కు కూడా ఈ కథ బాగా నచ్చడంతో వెంటనే గర్ల్ ఫ్రెండ్ కు ఓకే చెప్పారు. ఆల్రెడీ గర్ల్ ఫ్రెండ్ నుంచి వచ్చిన కంటెంట్ కు ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రాగా, ఈ మూవీ గురించి ఇప్పుడో కొత్త విషయం తెలుస్తోంది. ది గర్ల్ ఫ్రెండ్ లో రహుల్ ఓ మంచి పాయింట్ ను టచ్ చేశారని, ఆ పాయింట్ కు అమ్మాయిలు బాగా కనెక్ట్ అవుతారని, సినిమాలో రష్మిక క్యారెక్టర్, యాక్టింగ్, క్లైమాక్స్ గురించి కొంత కాలం పాటూ మాట్లాడుకుంటారని అంటున్నారు. ఇవన్నీ వింటుంటే రాహుల్ నుంచి మరో చి.ల.సౌ లాంటి సినిమా వస్తుందా అనిపిస్తోంది.

# సూర్య46 క్రేజ్ మామూలుగా లేదుగా!



కోలీవుడ్ హీరో అయినప్పటికీ టాలీవుడ్ లో కూడా సూర్యకు మంచి ఫాలోయింగ్, క్రేజ్ ఉన్నాయి. సినిమా సినిమాకీ కొత్తగా ప్రయత్నిస్తూ, ఎన్నో ప్రయోగాలు చేసే సూర్యకు గత కొన్ని సినిమాలుగా సరైన సక్సెస్ అందడం లేదు. కష్టపడుతున్నప్పటికీ సూర్యకు దానికి తగ్గ ప్రతిఫలం మాత్రం దక్కడం లేదు. ఎప్పటికప్పుడు కష్టపడటమే తప్పించి సక్సెస్ ను మాత్రం అందుకోలేకపోతున్నారు సూర్య.దీంతో తన తర్వాతి సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని ఎంతో కసిగా ఉన్న సూర్య, టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో చేతులు కలిపారు. సార్, లక్కీ భాస్కర్ లాంటి సక్సెస్‌ఫుల్ సినిమాలకు దర్శకత్వం వహించిన వెంకీ అట్లూరి చెప్పిన కథ సూర్యకు నచ్చడంతో ఆ కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి సెట్స్ పైకి తీసుకెళ్లారు. సూర్య ఎప్పట్నుంచో తెలుగులో స్ట్రయిట్ మూవీ చేయాలనుకుంటున్నారు కానీ అది ఇన్నాళ్లకు కుదిరింది.సూర్య కెరీర్లో 46వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రేమలు ఫేమ్ మమిత బైజు హీరోయిన్ గా నటిస్తుండగా, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇంకా పూర్తి కాకుండానే సూర్య46కు ఓ బంపరాఫర్ వచ్చినట్టు తెలుస్తోంది.సూర్య46 డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ రేటుకు సొంతం చేసుకుందని తెలుస్తోంది. టాలీవుడ్ ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం సూర్య46 డిజిటల్ హక్కుల కోసం నెట్‌ఫ్లిక్స్ నిర్మాతలకు రూ.85 కోట్ల భారీ మొత్తాన్ని చెల్లించనుందని తెలుస్తోంది. రీసెంట్ టైమ్స్ లో సూర్య ఫామ్ లో లేకపోయినప్పటికీ ఇంత భారీ మొత్తానికి అతని సినిమా డిజిటల్ రైట్స్ అమ్ముడయ్యాయంటే విశేషమనే చెప్పాలి. ఏదేమైనా సినిమా రిలీజ్‌కు ముందే ఇంత భారీ మొత్తానికి ఓటీటీ హక్కులు అమ్ముడు పోయాయంటే ఈ సినిమాపై ఎంత క్రేజ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

# స్త్రీ 2 తర్వాత సెన్సేషనల్ బయోపిక్.. అమ్మడు తగ్గట్లేదుగా..!



స్త్రీ 2 తో సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ అందుకుంది బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్. మడాక్ ఫిలింస్ బ్యానర్ లో తెరకెక్కిన ఈ సినిమా బాలీవుడ్ బడా స్టార్స్ సైతం షాక్ అయ్యేలా చేసింది. ఇక ఇదే బ్యానర్ లో శ్రద్ధా కపూర్ నెక్స్ట్ ప్రాజెక్ట్ చేస్తుంది. అది ఒక క్రేజీ ప్రాజెక్ట్ అవ్వడం అది కూడా ఒక బయోపిక్ అవ్వడంతో సంథింగ్ స్పెషల్ గా మారింది. శ్రద్ధా కపూర్ ఈసారి మరాఠీ తమాషా ఆర్ట్ ఫాం లెజెండ్ వితాబై జీవిత కథతో శ్రద్ధ రాబోతుంది. ఇండియన్ డాన్సర్, తమాషా ఆర్ట్ ఫాం స్పెషలిస్ట్ అయిన వితాబై బయోపిక్ తో ఈ సినిమా వస్తుంది.ఈ మూవీని ఛావా లాంటి సెన్సేషనల్ హిట్ మూవీ అందించిన లక్ష్మణ్ ఉటేకర్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాకు టైటిల్ గా ఈథ అని ఫిక్స్ చేశారు. మహారాష్ట్ర జానపద సంస్కృతిని తమాషా ఆర్ట్ ఫాం లో వితాబై ప్రదర్శనలు ఎంతో పేరు ప్రత్యేకత తెచ్చుకున్నాయి. ఇప్పుడు ఆమె కథను ప్రపంచానికి తెలిసేలా చేయాలని బాలీవుడ్ మేకర్స్ ఫిక్స్ అయ్యారు. ఆల్రెడీ ఈథ సినిమా షూటింగ్ మొదలైందని తెలుస్తుంది.మితాబై పాత్రలో శ్రద్ధా కపూర్ మరోసారి అదరగొట్టబోతుంది. లక్ష్మణ్ ఉటేకర్ లాస్ట్ ఇయర్ ఛావా సినిమాతో మరాఠి నాయకుడు శంభాజీ మహారాజ్ కథను ప్రేక్షకులకు చెప్పాడు. ఈసారి వితాబై జీవిత కథతో వస్తున్నాడు. ఈ సినిమా కోసం శ్రద్ధా కపూర్ స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్టు తెలుస్తుంది. ఇక ఈ సినిమాకు మ్యూజిక్ మేజర్ హైలెట్ గా నిలిచేలా ఉంది. అజయ్ అతుల్ కంపోజిషన్ లో ఈ సినిమా వస్తుంది.వితాబై బయోపిక్ తో వస్తున్న ఈ ఈథ సినిమాతో మరోసారి శ్రద్ధ ప్రేక్షకుల మనసులు గెలవాలని చూస్తుంది. లక్ష్మణ్ ఉటేకర్ అండ్ టీం ఈ సినిమాను చాలా సిన్సియర్ గా తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. ఈ డైరెక్టర్ తీసిన ఛావా సినిమా సెన్సేషనల్ హిట్ కాగా ఇప్పుడు ఈ ఈథపై కూడా హ్యూజ్ బజ్ ఏర్పడింది. స్త్రీ 2 తో సూపర్ హిట్ అందుకున్న తర్వాత శ్రద్ధా కపూర్ మరో డిఫరెంట్ అటెంప్ట్ చేస్తుంది. ఈథ సినిమాతో మరోసారి ఫిమేల్ సెంట్రిక్ సినిమాల్లో తన సత్తా ఏంటన్నది చూపించబోతుంది. శ్రద్ధా కపూర్ కూడా వితాబై రోల్ కోసం చాలా హోం వర్క్ చేస్తున్నట్టు తెలుస్తుంది.లక్ష్మణ్ ఉటేకర్ ఈ కథతో మరోసారి తన డైరెక్షన్ టాలెంట్ చూపించబోతున్నారు. ముఖ్యంగా పీరియాడికల్ కథలతో.. గొప్ప గొప్ప వ్యక్తుల జీవిత కథలను తీసుకుని ఆయన చేస్తున్న ప్రయత్నాలు సినీ లవర్స్ ని మెప్పిస్తున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM